




# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 01, ఏప్రిల్ 2025 16 పేజీలు


# బెట్టింగ్ యాప్‌లపై.. ఉక్కుపాదం

## సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

వైట్ కాలర్ నేరాలు పెరుగుతున్నాయి. శ్రమ పడకుండా తేలికగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వైట్ కాలర్ నేరాలకు యువత పాల్పడుతుంది. దీంతో పేద కుటుంబాలు దెబ్బతింటున్నాయి. యువత అప్పులు చేసి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పేద కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంటుంది. బ్రతకటానికి సవా లక్ష మార్గాలు ఉన్నాయి. కానీ నేటి యువత తప్పుడు మార్గాలను ఎంచుకుంటూ శ్రమ పడకుండా డబ్బు సంపాదించాలని దుర్బుద్ధితో బెట్టింగ్ యాప్ ల బారిన పడుతూ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము ఆన్లైన్ బెట్టింగ్, రమ్మీ పై ఉక్కు పాదం మోపెందుకు సిద్ధమైంది. రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26న స్పష్టమైన ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని విచారించటం శాశ్వత పరిష్కారం కాదని తెలంగాణలో ఈ సంస్కృతిని నిర్మూలించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెట్టింగ్ యాపులపై సి ట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

కఠిన శిక్షలు పడేలా ఆన్లైన్ గ్యాంబ్లింగ్ చట్టానికి సవరణలు చేస్తామని సిఎం అన్నారు. సిట్ ఏర్పాటు చేస్తామని శాసనసభలో ప్రకటించిన విధంగానే సిట్ చీఫ్ గా ఐజి రమేష్ ను నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందంలో ఐదుగురు ఉన్నత అధికారులు ఉండేలా ఏర్పాటు చేశారు. 90 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి అధిపతిగా రమేష్ పేరు ఖరారు చేయడంతో ఇక దర్యాప్తు ప్రారంభం కానుంది. ఇక బెట్టింగ్ వ్యవహారంలో సంబంధం ఉన్న






2 లో..

- యువతపై ప్రభావం చూపుతున్న యాప్‌లు
- బెట్టింగ్‌కు అప్పులు చేస్తున్న యువత
- పెరుగుతున్న యువత ఆత్మహత్యలు
- సిట్ ఏర్పాటుతో బెట్టింగ్ యాప్‌ల నియంత్రణపై ఫోకస్

# పట్టించుకునే నాధులు లేరు

## పట్టా రద్దుచేయ్ మహాప్రభు..

- కాలయములై నాలుగున్నర ఎకరాల భూమి కాజేశారు ..
- వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం కింద ఫిర్యాదు..
- ఐదుగురు పిల్లలను కన్నా నాకు బుక్కెడు అన్నం పెట్టలే..
- వృద్ధ వయస్సులో ప్రాణలతో పోరాటం ..
- కాటికెళ్లే వయస్సులో అధికారుల చుట్టూ తిరుగుతున్న మద్ది సాయిలు కన్నీటి గాధ
- న్యాయం చేయండంటూ జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు విజ్ఞప్తి



నల్లగొండ జిల్లా సివిల్ కోర్టు ఇచ్చిన ఆర్డర్




బాధితుడు మద్ది సాయిలు

**మునుగోడు, ప్రభాతవార్త**

కట్టె కాలే వరకు అంతా తామే అయి చూస్తానని నమ్మించి నాలుగున్నర ఎకరాల భూమిని గిఫ్ట్ డిడి ద్వారా కన్న పిల్లలు కాజేశారు... గొర్రెలను బారెలను ఆవులను బహుమతి గా ఇచ్చిన .. బంగారు గొలుసులను సైతం మెడలో వేసిన.. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఐదుగురు పిల్లల పెండ్లిలు చేసిన.. ఎనిమిది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒక్కరు బాసటగా నిలబడలేదు.. సంవత్సరం క్రితం కిందపడి కాలు విరిగిన కనీసం కనికరించలేదు.. కన్న పిల్లలే కాలయములై కాటికి పంపించాలని నాపై దాడి చేసింన్రు. ఆత్మ రక్షణ కొరకై పోలీస్ చుట్టూ తిరిగిన చివరికి పూరి గుడిసె మిగిలిందని "ప్రభాత వార్త"తో నల్గొండ జిల్లా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన

2 లో..

- దందాలకు అడ్డా తహసిల్దార్ కార్యాలయాలు
- సామాన్యులకు అందని ద్రాక్షలా రెవెన్యూ సేవలు
- లక్షల్లో బేరాసారాలు
- విచారణ నివేదికను తొక్కి పెడుతున్న పైరవీలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




2 లో..

# నిగ్గు తేల్చాల్సిందే!

## రెవెన్యూ శాఖకు అవినీతి

**భువనగిరి, ప్రభాతవార్త :**

అక్రమాలకు చెక్ పెట్టాలే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎన్ని సంస్కరణలు చేపట్టినా యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో అవినీతి అక్రమాలు యద్దేశ్చగానే కొనసాగుతున్నాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయడానికి జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో కొరడా ఝులిపించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నా కొంతమంది తహసిల్దార్‌లు చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి నేతల అండతో పైరవీలు చేసి అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో ప్లాట్‌లుగా చేసిన వెంచర్ భూములను పట్టా భూములుగా మార్చుతూ పట్టాదార్‌పాస్‌పుస్తకాలను జారీ చేసేలా నివేదికలను సిఫార్స్ చేశారన్న ఆరోపణలను ఎదుర్కొంటూ బీబీ నగర్ తహసిల్దార్ సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. ఈ సంఘటన మరువకముందే జిల్లా పరిధిలోని కొంతమంది

# బెట్టింగ్ యాప్‌లపై ఉక్కు పాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎవరిని వదిలేది లేదని ప్రభుత్వము స్పష్టం చేసింది. దీంతో సిట్ పకడ్బందీగా దర్యాప్తును ప్రారంభించనుంది. అంతేకాకుండా నేరస్తులకు విధించే శిక్షను పెంచేలా చట్ట సవరణలకు సిద్ధంగా ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్న విష యం తెలిసిందే. రాష్ట్రాలు దేశాల మధ్య విస్తరించిన అంతర్జాతీయ నేర సమస్య బెట్టింగ్ యాప్స్ తో పేద కుటుంబాలు దెబ్బతింటున్నాయి. యువత అప్పులు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు సంవత్సరాలు శిక్ష మాత్రమే ఉన్న ఆన్లైన్ గ్యాంబ్లింగ్ చట్టం 2017 కు కఠిన శిక్షలతో కూడిన సవరణలను వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇక బెట్టింగ్ యాప్స్ సృష్టించే వారి పై గట్టి నిఘా ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా ఎంతోమంది సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. పోలీస్ శాఖ అధికారు లు ఎప్పటికప్పుడు సభలు సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి బుధవారం విద్యాసంస్థల్లో ఎక్కడో ఒకచోట సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నారు. అయినప్పటికీ తెలిసి కూడా సైబర్ నేరాల బారిన పలువురు పడుతున్నారు. ఇక బెట్టింగ్ యాప్స్ టార్గెట్ ప్రధానంగా యువత. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు ఎక్కువగా వీటికి బానిసలు అవుతున్నారు. యాప్స్ ను ప్రమోట్ చేసిన ఇంఫ్లుయెన్సర్స్ తదనంతర పరిణామాలను ఊహించలేకపోతున్నారు. యాప్స్ ప్రమోట్ చేసిన తర్వాత వచ్చే ఇబ్బందులు ఎలా ఉంటాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా బెట్టింగ్స్ యాప్స్ ప్రభావము ఎక్కువగా యువతపైనే ఉంది. మంచి భవిష్యత్తు కలిగిన యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువతరం బెట్టింగ్ యాప్స్ బారిన పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మల్టీ లె వెల్ మార్కెటింగ్ స్కీములకు భిన్నంగా ఈ బెట్టింగ్ యాప్స్ యువతనే టార్గెట్ గా చేసుకొని దెబ్బతీస్తున్నాయి. పోలీస్ శాఖ ఉన్నత అధికారులు చెప్పినట్లు ఈ బెట్టింగ్ యాప్స్ ఎదుటివాళ్ల ఓడిపోయే విధంగానే డిజైన్ చేస్తున్నారు. ఒకటి రెండుసార్లు డబ్బులు వచ్చినప్పటికీ ఆ తర్వాత నష్టపరిచేందుకు ఎరవేస్తున్నారని విషయాన్ని తెలుసుకోలేక పోతున్నారు. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్ సే నోటు బెట్టింగ్ యాప్స్ పేరుతో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ ప్రారంభించిన అవగాహన కార్యక్రమం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కదలిక వచ్చింది. అంతేకాకుండా కేంద్రంలో కూడా కదలిక వచ్చేలా చేసింది. గతంలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాల పైన పోరు సాగించిన సజ్జనార్ వాటికి సంబంధించి ప్రత్యేక చట్టం వచ్చేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిది. ప్రస్తుతము బెట్టింగ్ యాప్స్ పై కూడా యువతకు అవగాహన కల్పించేందుకు యువత బెట్టింగ్ యాప్స్ బారిన పడకుండా చూసేందుకు గాను హ్యాష్ ట్యాగ్ సే నో తూ బెట్టింగ్ యాప్స్ ప్రారంభమైంది. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది సెర్చ్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడము వారిని ప్రోత్సహించటము సైబర్ టెర్రరిజం కిందికి వస్తుంది. ఇంతకుముందు పోలీస్ శాఖ ఎన్నో ఆర్థిక దోపిడీలను అరికట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ పై దృష్టి సారించింది. బెట్టింగ్ యాప్స్ ను బ్యాన్ చేయడంతో పాటు యాప్స్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం ఖాయమని పోలీస్ శాఖ అధికారులు అంటున్నారు. బెట్టింగ్ నెట్వర్కులు విదేశాల నుండి పనిచేస్తున్నందున కట్టడి చేయకపోతే యువత నష్టపోక తప్పదు. ఈ క్రమంలోనే ప్రభుత్వము బెట్టింగ్ యాప్స్ పై ఉక్కు పాదం మోపుతుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండకపోతే నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుంది. తమ పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలంటే తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలి. లేని పక్షంలో బెట్టింగ్ యాప్స్ బారినపడి బంగారు భవిష్యత్తును నష్టపరుచుకుంటారు. బెట్టింగ్ దందాను నియంత్రించకపోతే దేశానికి ఉపయోగపడాల్సిన యువత అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని కోణాల్లో ఆలోచించిన రాష్ట్ర ప్రభుత్వం బెట్టింగ్ యాప్ ల పై సిట్ ఏర్పాటు చేసింది. దర్యాప్తు ఎంతో కాలం కొనసాగక తప్పదు. సిట్ బృందం దర్యాప్తు బెట్టింగ్ యాప్స్ తీరుతెన్నులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. యాప్స్ నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సిఫారసు చేయాలి. పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికను 90 రోజుల్లో డీజీపీకి సమర్పించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో సిట్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడంతో బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్స్ గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. కఠినమైన చట్టాలను అమలు చేయడంతో పాటు యాప్స్ నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో యువత నష్టపోకుండా ఉండేందుకు వారి భవిష్యత్తు బాగుంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా పోలీస్ శాఖ అధికారులు బెట్టింగ్ యాప్స్ పై ప్రత్యేక దృష్టి సారించారు. పలు కేసులు కూడా నమోదు చేశారు. సైబర్ నేరాలతో నష్టపోయిన బాధితులకు తిరిగి డబ్బులు వచ్చేలా కృషి చేశారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సైబర్ నేరాలతో నష్టపోవడంతో పాటు బెట్టింగ్ యాప్స్ కు బానిసలవుతున్న యువతను చైతన్యపరిచేందుకు , నష్టపోకుండా ఉండేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

# పట్టించుకునే నాధులు లేరు

**(మొదటి పేజీ తరువాయి..)**

మద్ది సాయిలు (90) తెలిపిన కన్నీటి గాధ...వివరాల్లోకి వెళ్తేమద్ది సాయిలు మొదటి భార్య పార్వతమ్మ 1979 సంవత్సరంలో మరణించింది. అప్పటికే పార్వతమ్మకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వారి సంరక్షణతో పాటు తన వారసుడి కోసం చండూరు మండలం గ్రామానికి చెందిన లక్ష్మమ్మను రెండవ భార్యగా 1979 అదే సంవత్సరంలో వివాహం చేసుకున్నాడు. పెద్ద మనుషుల , మొదటి భార్య అన్నదమ్ముల సమక్షంలో మద్ది సాయిలు పేరున ఉన్న మొత్తం భూమిని తన రెండవ భార్య అయిన లక్ష్మమ్మ సంతానానికి చెందుతుందని వీలునామా రాసి ఉన్నారు.. వీలునామా ఒప్పందం ప్రకారం మొదటి భార్య పిల్లల పెళ్లిళ్లు వారు బాగోగులు వారి మేనమామలు చూసుకునేటట్లుగా పేర్కొన్నారు.. అయినప్పటికీ రెండవ భార్య లక్ష్మమ్మ సాయిలు దంపతులు ఇద్దరు కలిసి మొదటి భార్య కూతుర్లైన బుజ్జమ్మ , లింగమ్మ, యాదమ్మ ల పెండ్లిలను కట్న కానుకలతో ఘనంగా చేశారు.. అదే తరహాలోనే రెండవ భార్య అయిన లక్ష్మమ్మ ఇద్దరు కూతుర్లు, కుమారుడు సైదులు వివాహములు కూడా ఘనంగా నిర్వహించారు...మొదటి భార్య కూతుర్లు ఆస్తికోసం పన్నిన పన్నాగం .. రెండవ భార్య లక్ష్మమ్మకు మూడవ సంతానంగా సైదులు వారసుడిగా పుట్టడంతో తన తండ్రి పేరున ఉన్న ఆస్తికోసం పన్నాగం పన్నారు. తండ్రి సాయిలు మచ్చిక చేసుకొని అంత తామయ్యాయి చూసుకుంటామని కట్టెకాలే వరకు కావలిగా ఉంటామని నమ్మబలికించి మద్యం మత్తులోకి తీసుకెళ్లి మండలంలోని చెల్లెడు గ్రామానికి చెందిన వంగూరి బుజ్జమ్మ భర్త యాదయ్య, నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామానికి చెందిన ఎంపల్ల యాదమ్మ భర్త సత్తయ్య అగు ఇద్దరు కుమార్తెలు 1998 సంవత్సరంలో సర్వే నెంబర్లు 414/ఉ 0. 23గుంటలు, 416/ఉ 0.19 గుంటలు, 417/ఉ 0.14 గుంటలు, 418/ఉ 0.09 గుంటలు, 422/ఊ 0.05 గుంటల భూమిని అలాగే 418/ఊ 0.09 గుంటలు, 416/ఊ 0.18గుంటలు, 414/ఊ /1 0.23గుంటలు, 422/ఊ /2 0.06 గుంటలు, 417/ఊ 0.14 గుంటల మొత్తం 3.20 గుంటల భూమిని పట్టా చేశాడు. మిగిలిన ఒక ఎకరం భూమిని కూడా కూతుర్లు మార్కెట్లో అమ్మకాని పెట్టగా సాయిలు అడ్డుకొని 2020 సంవత్సరంలో తన కుమారుడు మద్ది సైదులు పేరున పట్టా చేసిన ఇరువురు కలిసి బుక్కెడు అన్నం పెట్టలేదు బాగోగులు చూడలేదు.. నా మొదటి భార్య కూతుర్లు రెండు మూడు సార్లు నాపై దాడి చేయడమే కాకుండా చంపాలని చూశారు. వాళ్ల నుండి ప్రాణహాని ఉందని రక్షించండి అంటూ పలుమార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగాను. సెటిల్మెంట్ తో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూమి అమ్మకమద్ది సాయిలు తమ సంరక్షణ బాగోగులు చూడడం లేదని నన్ను పట్టించుకోవడం లేదని కనీసం ఒక్కపూట అన్నం పెట్టడం లేదని 2021



సంవత్సరంలో నల్లగొండ జిల్లా సివిల్ కోర్టులో నేను నా రెండవ భార్య ఇరువురం కలిసి కూతుర్లకు నా కుమారునికి చేసిన 4 ఎకరాల 20 గుంటల భూమి పట్టా రద్దు చేయుటకై కేసు వేశానని తెలిపారు. ఎలాగైనా పట్టా రద్దు చేసి తిరిగి స్వాధీనం పరుచుకుంటాడని భయంతో వంగూరి బుజ్జమ్మ, ఎంపల్ల యాదమ్మ ఇరువురు తమ పేరున ఉన్న 3 ఎకరాల 20 గుంటల భూమిని సుమారుగా కోటి 50 లక్షల విలువగల ఆస్తిని నా ఇద్దరు కుమార్తెలు కలిసి హైదరాబాద్ కి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సెటిల్మెంట్ ద్వారా కేవలం 50 లక్షల రూపాయలకే విక్రయించారు. కోర్టులో ఉందని 414, 415, 416, 417, 418, 422 ఈ సర్వే నెంబర్ లో ఎలాంటి పట్టా మార్పిడి జరగకూడదని ఫిర్యాదు చేసినప్పటికీ మునుగోడు తహసిల్దార్ పట్టా మార్పిడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. జిల్లా కలెక్టర్, చండూరు ఆర్డీఓ ట్రిబ్యునల్ వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం కింద ఫిర్యాదునా కుమార్తెలు నా కుమారుడు వంగూరి బుజ్జమ్మ, ఎంపల్ల యాదమ్మ, మద్ది సైదులు నన్ను నమ్మించి 4 ఎకరాల 20 గుంటల భూమిని గిఫ్ట్ డీడీ ద్వారా పట్టా చేయించుకున్నారు. నా బాగోగులు నా యోగక్షేమాలు చూడకుండా నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రాణాలను సైతం తీయాలని దాడులు చేశారు. అందుకే ఫిబ్రవరి 07. 2025న జిల్లా కలెక్టర్, చండూరు ఆర్డీఓ కి ట్రిబ్యునల్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కింద నా కుమార్తెలు, నా కుమారుడు గిఫ్ట్ డీడీ ద్వారా చేసుకున్న పట్టాను రద్దుపరిచాలని తిరిగి అట్టి భూమిని నా పేరున పట్టా చేయాలని ఫిర్యాదు చేసి ఉన్నాను.. ఫిర్యాదు ప్రకారం విచారణ జరిపించి చట్టపరంగా నాకు న్యాయం చేయాలని నేను సంపాదించుకున్న నా భూమి నాకు తిరిగి అప్పగించాలని నేను బ్రతికి ఉన్నన్ని రోజులు నా భూమిపై వచ్చే ఫలాలను అనుభవించాలని కోరుకుంటున్నాను. నాకట్టే కాలిన తర్వాత నేను జన్మనిచ్చిన ఐదుగురు పిల్లలకు సమానంగా భూమి చెందేలా చూడాలని కలెక్టర్, ఆర్డీఓ లకి విజ్ఞప్తి చేస్తున్నాను.

# నిగ్గు తేల్చాల్సిందే..!

**(మొదటి పేజీ తరువాయి..)**

తహసిల్దార్లు ధరణి చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని కొంతమంది తహసిల్దార్లు ఈ యొక్క ధరణి గ్రీవెన్స్ ను సరిచేయాలంటే ముడుపులు ఇవ్వాల్సిందేనంటూ కార్యాలయంలో పనిచేసే కింది స్థాయి సిబ్బందిని మధ్యవర్తిగా ఎంచుకుని బేరసారాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో హద్దురాళ్ళ సమస్య అపరిష్కృతంగా ఉండడంతో భారీ ఎత్తున అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్నా ఆరోపణలు ఉన్నాయి. వేలాది ఎకరాల భూ సమస్య యాదాద్రి జిల్లాలో యేండ్ల తరబడి నుంచి కొనసాగుతుంది. యాదాద్రి జిల్లా రాజధానికి సమీపంలో ఉండడంతో భువనగిరి, బీ.బీ నగర్, తుర్కపల్లి, పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో కోట్ల విలువైన భూమి హద్దురాళ్ళను ఇటు రెవెన్యూ శాఖ, ఇటు అటవీ శాఖ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కారానికి నోచుకోకుండా పోతుండడంతో అవకతవకలు జరగడానికి ప్రధాన ఆస్కారం ఏర్పడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

దందాలకు అడ్డాగా కొన్ని తహసిల్దార్ కార్యాలయాలు మారడంతో సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలు అందని ద్రాక్షలా మారాయి. రెవెన్యూ అటవీ శాఖల మధ్య స్పష్టత లేకపోవడంతో హద్దు రాళ్ళ వివాదం యేండ్ల తరబడి నలిచిపోతుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 56,391 ఎకరాల్లో నెలకొంది. అందులో యాదాద్రి జిల్లాలో హద్దురాళ్ళ సమస్య నాలుగు వేల ఎకరాల్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల చౌటుప్పల్ మండలంలోని ఇఫ్రాన్‌పేట రెవెన్యూ శివారు పరిధిలో ఒక ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని దర్జాగా ప్లాట్లను విక్రయిస్తున్నా ... అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువు అవ్వడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. చనిపోయిన రైతుల భూములను కుటుంబసభ్యుల మీద వారసత్వంగా పట్టా మార్పిడి చేయడానికి కొన్ని తహసిల్దార్ కార్యాలయాలు భారీ ఎత్తున ముడుపులు గుంజుతున్నారన్న ఫిర్యాదులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా వారి ఆగడాలు రోజురోజుకు మించిపోతున్నాయే తప్ప అడ్డుకట్ట పడడం లేదు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లే రికార్డు సృష్టించడం, లేనిభూములు ధరణి పహానీలో సర్వే నెంబర్లలో సంబంధం లేని వ్యక్తుల పేర్లను తెరపైకి తీసుకుని వస్తూ బేరసారాలు కుదుర్చుకుని దర్జాగా పట్టాదారుపాస్‌పుస్తకాలను జారీ చేసిన సంఘటనలు జిల్లాలో లేకపోలేదు.

జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రెవెన్యూ అక్రమార్కులపై కొరడా ఝులిపించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తిస్థాయిలో నివేదికను తయారు చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా కొంతమంది నేతలతో పైరవీలు చేస్తూ అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు విజిలెన్స్ శాఖ, మరోవైపు జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూ శాఖలో పేరుకుపోతున్న అక్రమాలకు చెక్‌పెట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు.

ఉమ్మడి జిల్లా పరిధిలో సూర్యాపేట జిల్లాలో 279 రెవెన్యూ గ్రామాలు ఉండగా 257 మంది రెవెన్యూ అధికారులుగా యాదాద్రి జిల్లాలో 321 రెవెన్యూ గ్రామాలు ఉండగా, 203 మంది గ్రామ రెవెన్యూ అధికారులుగా, నల్గొండ జిల్లాలో 566 రెవెన్యూ గ్రామాలు ఉండగా 370 మంది వీఆర్వోలు రెవెన్యూ శాఖ తరుపున సేవలు అందించే వారు. వీరు లేకపోవడంతో తహసిల్దార్ కార్యాలయంలో రోజురోజుకు భూ సమస్యలు పెరుకుపోవడంతో పాటుగా చెయ్యి తడపాల్సిన దుస్థితి నెలకొంది. కంచె చేను మేస్తే కాపు కాసే వారు ఎవరు అన్న చందనంగా రెవెన్యూ శాఖ పరిస్థితి తయారైంది. ఇప్పటికైనా తహసిల్దార్ కార్యాలయాల్లో చోటు చేసుకున్న అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

వెల్లివిరిసిన మత సామరస్యం!!

**మసీదులు, ఈద్గాల్లో భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

**చిట్యాల రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** నెల రోజుల రంజాన్ ఉపవాస దీక్షలు ముగియడంతో చిట్యాల మండల వ్యాప్తంగా ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ ను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ముస్లింలు ఉదయమే నూతన వస్త్రాలను ధరించి, గ్రామ శివారులోని ఈద్గాల వద్దకు చేరుకొని భక్తి శ్రద్ధలతో సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దలు ప్రవక్త సందేశాన్ని వినిపించి, ధార్మికోపన్యాసాలను చేశారు. రంజాన్ పండుగ విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనాలతో వివరించారు. గ్రామాల్లోని ముస్లిం సోదరులంతా ఈద్గా మసీదుల వద్దకు ఒకేసారి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. చిన్నాపెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శాంతియుత జీవనమే రంజాన్ పండుగ ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ఇళ్లకు వెళ్లి బంధుమిత్రులను ఆహ్వానించి షేర్ ఖుర్మా, మాంసాహార వంటకాలతో విందును ఇచ్చారు. ఈసందర్భంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు దుబ్బ కుమారస్వామి,



పంతంగి వెంకటేశం, బొడిగె బక్కశెట్టి, బుస్సు శ్రీనివాస్ పలువురు మసీదు వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసంల క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవప్రార్థనలు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మస్జిదు కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్, మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జబ్బార్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్ నాయకులు గాలీబ్, వాజీద్, యూసుఫ్, అసద్ అలీ, హర్షద్ అలీ, హన్నుభాయ్, మాజీద్, సాజీద్, సోహెల్, ఆసీఫ్, ఉస్మాన్, అమేర్, అదిల్, ఓమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గుర్తుతెలియని మృతదేహం లభ్యం

: ఎస్సై శ్రీశైలం



**బొమ్మల రామారం మార్చి 31 ప్రభార్తవార్త :** బొమ్మలరామారం మండలం లోని కాజిపేట గ్రామ శివార్లలో ఉన్న షామీర్ పేట వాగులో సోమవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయ్యిందని ఎస్సై బుగ్గ శ్రీశైలం తెలిపారు మృతుడి వయస్సు సుమారు గా 3035 సంవత్సరాల వయస్సు ఉంటుందని మృతుడు డొంకేన కిష్టయ్య వ్యవసాయ భూమి పక్కన గల షామీర్ పేట వాగులోగల చిన్న చెరువు గుంటలో చేపలు పట్టడానికి దిగి ఈతరాక మునిగిపోయి చనిపోయినట్లుగా ఉందని మృతుడు నలుపు రంగు షర్టు పైన పెసర రంగు టీ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని మృతుని వివరాలు తెలిసినచో బొమ్మల రామారం పోలీస్ స్టేషన్కు తెలియపరచగలరని ఆయన అన్నారు కేసు నమోదు చేసుకొని అన్ని విధాల దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

## విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:*



అనుముల మండలం వీర్ల గడ్డ తండా లో సోమవారం ఆంగోతు హర్జ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం సి కోటి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, తాజా మాజీ సర్పంచ్ సంధ్య రాము, పేరూరు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ మనది పురుషోత్తం యాదవ్, అశోక్ ,భీమా నాయక్, మురళి, హరి, చంద్రమోళి, రమేష్, హాథిరామ్, మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 31*



బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరే కార్ రమేష్ జి సల్లోజు శేఖరాచారి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులు ఉపవాసం ఉండి అతి పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని ఆయన అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు చేదోడు వాదోడుగా ఉండేదని గుర్తు చేశారు ఈద్గా వద్దకు బందోబస్తు కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పట్టణ సిఐ శ్రీను నాయక్ ఎస్సై సంపత్ గౌడ్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు మరియు మైనార్టీ సోదరులు అందరికీ రంజాన్ ఈద్ ముబారక్ చెప్పారు అందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హిల్ కాలని పైలాన్ కాలనీ మోజాన్లు మసీదు పెద్దలు గౌస్ బాయ్ అలీ భాయ్ రషీద్ మక్సుద్ నజీర్ జహంగీర్ రజాక్ అలీ బాబా హబీబ్ హాజీ ఖాజా జానీ జిలాని రియాజ్ నజీర్ మహబూబ్ యూసుఫ్ పఠాన్ సలీం అహ్మద్ ఖాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

## గార్లపాటి నాగసాయి పరమేష్ పార్థీవ దేహానికి నివాళులు

బి జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు

**నకిరేకల్ ప్రభాత వార్త మార్చి 31** నకిరేకల్ మండలం మంగళపల్లి సోంతగ్రామం కు చెందిన తనకు చదువు నేర్పిన గురువు గార్లపాటి నాగసాయిరమేష్ ఆకాలమరణం చెందడంతో భావోద్వేగానికి లోనైనా కాంగ్రెస్ నేత బి జె ఆర్ వారిపార్థివ దేహానికి నివాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బచ్చుపల్లి గంగాధర్ రావువారితోపాటు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీనుగారు, మాజీ వార్డుసభ్యులు పోలగోని రాములు ,మాజీ ్ర చైర్మన్ గునగంటి సురేష్, గ్రామ పెద్దలు బచ్చుపల్లి ప్రకాష్ రావు, పెద్దమేతరి కందికంటి వెంకన్న, గుండాల సోమయ్య ,గాధరి రాఘవులు, నకిరేకంటి అంజయ్య, కందికంటి రమేష్, కందికంటి యల్లయ్య, కంచర్ల ఈశ్వరాచారి, మేడిపల్లి సోమయ్య, కంచర్ల శ్రీను పరామర్శించారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ. ప్రభాతవార్త .మార్చి 31*



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు రోడ్డు ఈద్గాను సందర్శించి ప్రార్థన లో పాల్గొని జిల్లాలో ప్రార్థన మందిరాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందనీ జిల్లా ఎస్పి తెలిపారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసా దీక్షలు చేసి నేటితో ముగించు కోవడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంసస్తూ ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జయ వీర్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 31*




రంజాన్ పండుగ సందర్భంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ కి శాలువ తో సన్మానించడం జరిగింది. ..హిల్ కాలనీ మైనార్టీ యువకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ఖాసిం, మోలాలి, ఇంతియాజ్, నాగురు, ఇలియాస్ ,నాగులు మీరా, ఇబ్బు లకు జయవీర్ , తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలియచేయడం జరిగింది

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి



**మార్చి 31ప్రభాతవార్త** తిప్పర్తి మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 రోజులు గా ముస్లింలంతా పవిత్ర రంజాన్ మాసంలో దీక్షలో ఉన్నారని అన్నారు ముస్లిం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు అన్నారు హిందూ ముస్లింలు క్రైస్తవులు అందరూ కలిసి నల్గొండ నియోజకవర్గాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో అభివృద్ధి చేసుకునేందుకు మనందరం ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మమ్మద్ జావిద్. ఆదిమూలం ప్రశాంత్. కిన్నెర అంజయ్య. గుండెబోయిన సైదుల. వంగూరు గిరి తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి కరాటే శిక్షణ ప్రారంభం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి31** మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయం గ్రౌండ్ లో సమ్మర్ క్యాంప్ కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు సుమన్ షాటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే డో అకాడమీ ఇండియా అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల తో మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు భద్రత లేదని ప్రతినిత్యం ఎక్కడో ఒక దగ్గర దాడులు హత్యలు అత్యాచారాలు మహిళలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతినిత్యం కుటుంబ సభ్యులు భద్రత కల్పించలేరని అందుకు ప్రత్యామ్నాయంగా కరాటే నేర్చుకోవడం ద్వారా ధైర్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా మానసిక ధైర్యంతో పాటు దేహ దారుఢ్యం కలిగి ఎవరైనా దాడి చేసిన సమయంలో ఎలా ఎదుర్కోవాలో కరాటే శిక్షణ ద్వారా మెలికలు నేర్చుకుంటారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను కరాటే శిక్షణలో చేర్పించి వారికి శిక్షణ అందించేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రతిరోజు ఉదయం సమయంలో శిక్షణ ఉంటుందని ఆసక్తి ఉన్నవారు కరాటే మాస్టర్ నెంబర్9849875593ని సంప్రదించాలని తెలిపారు.

# వరి కోతలు ప్రారంభం

నడిగూడెం, మార్చి 31, (ప్రభాతవార్త): యాసంగి సీజన్ లో భాగంగా మండలంలో ముందుగా సాగుచేసిన వరి కోతలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ బోర్లు, బావుల కింద ముందుగానే వరి సాగు చేశారు. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో కొంతమేరకు వరి పైర్లు ఎండిపోయాయి. రైతులు ప్రత్యామ్నాయ మార్గాల్లో కొంతమేరకు నీరు పొలాలకు పారే విధంగా చర్యలు తీసుకొని పంటను కాపాడుకున్నారు. ఈ క్రమంలోనే బోర్లు బావుల కింద వరి కోతలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా ఎడమ కాలువ కింద సాగుచేసిన రైతులు కూడా వరి కోతలు ప్రారంభించారు. ఎక్కువగా యంత్రాలను వినియోగిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో తొందరగా వ్యవసాయ పనులు పూర్తి చేసుకునేందుకు గాను యంత్రాలను వాడుతున్నారు. యాసంగిలోవాతావరణం లో మార్పు కారణంగా వరి పైర్లకు పలు రకాల తెగుళ్ల సోకాయి. దీంతో తెగుళ్ల నివారణకు రైతులు ఎన్నో చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రాకుండా దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ యాసంగిలో ఒకవైపు భూగర్భ నీటిమట్టం అడుగంటటం మరోవైపు తెగుళ్ల సోకడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ పను లు తొందరగా పూర్తి చేసేందుకు గాను యంత్రాలను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే పనిలో ఉన్నారు.




## ఘనంగా రంజాన్ వేడుకలు



నడిగూడెం, మార్చి 31, (ప్రభాతవార్త): నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలను ఆచరించిన ముస్లింలు రంజాన్ పర్వదినం నిర్వహణతో ఉపవాస దీక్షలు ముగిశాయి. కొత్త దుస్తులను ధరించి స్థానిక ఈద్గా వద్ద ప్రార్థనలను నిర్వహించారు. మత పెద్దలు రంజాన్ పర్వదిన ప్రాధాన్యతను వివరించారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ నందోత్సవాలతో రంజాన్ పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సేమియా ఎంతో రుచికరంగా తయారు చేసే బంధువులకు స్నేహితులకు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రామాపురం, రత్నవరం, తెల్లబల్లి, సిరిపురం, వల్లపురం, రామచంద్రపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

### ఈద్గా లో ఈద్‌ఉల్‌ఫితర్ సామూహిక ప్రార్థనలు.

కోదాడ, మార్చి 31, (ప్రభాతవార్త): అల్లా ఆశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదర భావాలు పెంపొందాలని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాదీ అన్నారు. సోమవారం పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు. రంజాన్ మాసం లో ఆచరించిన ఉపవాస దీక్షల స్ఫూర్తితోనే అందరూ తమ జీవితాన్ని పరిపూర్ణంగా గడపాలన్నారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన మాసం రంజాన్ మాసం అని రంజాన్ మాస దీవెనలు ప్రజలందరికీ కలగాలన్నారు . రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు మతాలకు కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. ఈద్గా వద్ద రాజకీయ పక్షాల శుభాకాంక్షలు.. రంజాన్ పండుగ సందర్భంగా





ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సిపిఎం తదితర రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మహబూబ్ జానీ, ఎర్నేని బాబు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నడిగూడెం, మార్చి 31, (ప్రభాతవార్త): పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ మేరకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము ఒక్కొక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందజేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. హుజూర్నగర్ లో నిర్వహించిన సన్న బియ్యం పథక ప్రారంభ సభ విజయవంతంగా జరిగిందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పథకాన్ని ప్రారంభించేందుకు కృషి చేశారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రతిరోజు పేదలు పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో సన్న బియ్యాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నడిగూడెం, మార్చి 31, (ప్రభాతవార్త): రంజాన్ పర్వదిన పురస్కరించుకొని సోమవారం నడిగూడెంలో ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం నెలరోజుల పాటు రంజాన్ మాసంలో కఠోర దీక్షలు చేసి ఎంతో పవిత్రంగా ప్రార్థన చేస్తారని తెలిపారు. మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్, నాయకులు బాణాల నాగరాజ్, వేపూరి సుధీర్, పాత్రికేయులు మొలుగూరి గోపి,గుండు

## ఘనంగా రంజాన్ వేడుకలు



మునగాల మార్చి 31 (ప్రభాతవార్త): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం హిందూ ముస్లింలు ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని సమానత్వం, కరుణ, దాతృత్వానికి ప్రతికైన రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలతో జరుపుకున్నారు. మండల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామం లో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముస్లిం యువత ఆధ్వర్యం లో కుల మతాలకు అతీతంగా సేమియా పంపిణీ చేసి ప్రతి ఒక్కరి అభినందనలు చూరగొన్నారు .గ్రామం నుంచి వచ్చి పోయే వారికి సేమియాలు అందించడం తో ముస్లిం యువతకు గ్రామ పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు . 500 మందికి సెమీయాలు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ ముస్లిం యువత పాల్గొన్నారు

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మార్చి 31 (ప్రభాతవార్త): స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం ఏకాదశ మహన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు ఘన ంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర ్సింహారెడ్డి,ధర్మకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం



అనంతగిరి మార్చి 31 (ప్రభాత వార్త): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం అమీనాబాద్ ఈద్గ వద్దకు ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం పెద్ద డా. షేక్ రఫీవుల్లా మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు.30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు.ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి,పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ జరుపుకున్నారు.

## ముమ్మరంగా ఉపాధి పనులు

నడిగూడెం, మార్చి 31, (ప్రభాతవార్త): మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత 15 రోజులుగా గ్రామాల్లో పనులు వేగవంతం చేశారు. అవసరమున్నవారికి జాబ్ కార్డులను జారీ చేస్తున్నారు. మండల పరిషత్తు అధికారులు, జిల్లాస్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.కార్యదర్శులు పనులపై ఫోకస్ పెట్టారు. మండలంలోని 15 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి. పంట కాలువల్లో పూడిక తొలగింపు, రహదారులకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు, దొంకదారుల మరమ్మతులు, పశువుల కొట్టాల నిర్మాణ ము పనులు జరుగుతున్నాయి. జాబ్‌కార్డు ఉన్నవారందరికీ పను లు కల్పిస్తున్నా రు. నడిగూడెం,బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవ పురం, రామచంద్రాపురం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో పను లు ముమ్మరంగా జరుగుతున్నాయి. పశువుల కొట్టాలు నిర్మించే పనిలో నిమగ్నమయ్యారు. ఈసారి పశువుల కొట్టాల

# యువత క్రీడల్లో రాణించాలి

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త: యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, సిఐ ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీబీనగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఏకాగ్రత పెంపొందించడంతోపాటు శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడలతో సమాన భావం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్, పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ యువతకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వంజాల పెంటయ్య గౌడ్, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.






# సిపిఎం అఖిలభారత 24వ మహాసభలకు ప్రతినిధిగా ఎండి .జహంగీర్

భువనగిరి ,మార్చి 31 ప్రభాతవార్త: తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో జరిగే సిపిఎం 24వ అఖిలభారత మహాసభలకు ప్రతినిధిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రతినిధిగా వెళ్ళనున్నారు. ఏప్రిల్ 2 నుంచి 6 వరకు జరిగే సిపిఎం అఖిలభారత మహాసభలు భారతదేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చూపనున్నాయని, బిజెపి మతోన్మాద అర్థిక, నయా ఉదారవాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో సిపిఎం చేసే పోరాటాలను మహాసభలలో తీసుకోనున్నారు.ఈ మహాసభలకు తెలంగాణ నుండి 34 ప్రతినిధులు వెళుతున్నారు.మొత్తం 800మంది ప్రతినిధులతో జాతీయ మహాసభ జరుగుతుంది. మతోన్మాద, పెట్టుబడి రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా వామపక్ష, సెక్యూలర్ రాజకీయాలను బలోపేతం చేసే దిశ లో చర్చ జరుగుతుందని ఎండి జహంగీర్ తెలిపారు.



# వేములకొండ ఆలయ వేదపండితుడికి ఉగాది పురస్కారం

ఆత్మకూరు (ఎం) మార్చి 31 ప్రభాతవార్త: వేములకొండ మత్స్య గిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అర్చకులు శ్రీ శుక్ల యజుర్వేద పండితులు వేపా. సంతోష్ కుమార్ శర్మకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉగాది పురస్కారాలు అందజేసి, శాలువలతో సత్కరించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉగాది వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వివిధ విభాగాలలో విశేష కృషి చేసిన వారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేపా సంతోష్ కుమార్ శర్మ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహస్వామి వారి సేవలకు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ సన్మాన పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కటాక్షం తో పాటు గురువుల అనుగ్రహంతో ఆలయ అధికారులు, తోటి అర్చకులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందరి సహకారంతో ఈ సన్మానాన్ని అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

భువనగిరి, మార్చి 31 ప్రభాతవార్త



:రంజాన్ పండగనుముస్లింలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగాజరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నాపెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేకప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనంచేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంసభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగేజిల్లాపరిధిలోనిమోత్కూరు, , చౌటుప్పల్, అడ్డగుడూరు, గుండాల, ఆలేరుతదితరమండలాల పరిధిలోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్ మార్చి 31 ప్రభాతవార్త : భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 శనివారం జరగబోయే వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణ వాడ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర, శోభయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ హనుమాన్ ర్యాలీలో యువకులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్,జిల్లా కోశాధికారి చామ రవీందర్,జిల్లా సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు మల్లికార్జునచారి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు, విహెచ్ పి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, వల్లభోజు సతీష్, బింగి భరత్ కుమార్, నమిలె నవీన్,సుదగాని ఆంజనేయులు,ఎం కె శ్రీధర్, దేవరకొండ నరసింహ చారి, రత్నపురం శ్రీశైలం, రత్నపురం బలరాం,బెల్లంకొండ చందు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్,హిందువాహిని ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# 12 నుండి పూర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ మార్చి 31 ప్రభాతవార్త:



భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్12శనివారం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 13 ఆదివారం కొండ పైన స్వామి వారి పాదాల పూజ అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం, ఏప్రిల్14 సోమవారం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పూర్ణగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామి వారి లగ్నపత్రిక వ్రాసినట్లు ఆలయ ప్రధానార్చకులు జ్యోషి పవన్ కుమార్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పబ్బతి ఉప్పలయ్య, బత్తిని సుధాకర్ గౌడ్, సురపంగ పద్మ నర్సింహ్, ఎల్లంల జంగయ్య యాదవ్ మరియు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎల్లంల జంగయ్య యాదవ్, గుడి సేవకులు కొత్తపల్లి నాగయ్య, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన బీర్ల అయిలయ్య

గుండాల, మార్చి 31 ప్రభాతవార్త గుండాల మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు .అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని హజ్ కమిటీ మెంబర్ షర్ఫుద్దీన్ నివాసంలో కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోల్గొండ యాదగిరి ,మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ యాదవ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం, నాయకులు దార సైదులు ఇమ్మడి దంతూరి ల్లయ్య, అన్నేపర్తి యాదగిరి ,పొడి శెట్టి వెంకన్న, దేవన బోయిన ఐలయ్య, గూడెపు కుమార్, జిట్టా అంజయ్య, బూడిద ఉప్పలయ్య, ఉడుత శ్రీనివాస్ ,గడ్డం ప్రసాద్ ,నూనె ముంతల యాదగిరి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

ఆత్మకూరు (ఎం),మార్చి 31 ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద సోమవారం ఉదయం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాస కవిత, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గుండెగాని ఐలయ్య గౌడ్, దొంతరబోయిన భాస్కర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెల్ల అనిల్, పోనగాని జాంగిర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీముద్దీన్, అఫ్జల్, మతిన్, హైమద్, పైల దామోదర్ రెడ్డి, ఎలగందుల మహేష్, గుండెగాని కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

### ...హామీలు అమలు చేయాలని బిజెపి పోరుబాట

**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:** కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేటికీ హామీలను అమలు చేయలేదని,ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పుల్లెంల గ్రామంలో సోమవారం ధరఖాస్తులను తీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ బిజెపి నాయకులు బొబ్బల మురళిమనోహర్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామి గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ చేయూత పథకం ద్వారాపెన్షన్ రూ.4లకు పెంచుతామని,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళలకు రూ.2500 అందజేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు.ఆరు గ్యారెంటీల లో ప్రధానంగా చేయూత, మహాలక్ష్మి పథకాలు ఏడాదికాలం గడిచి పోయినా అమలు చేయలేదని, తక్షణం వాటిని అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్హులైనవారితో ధరఖాస్తులను స్వీకరిస్తున్నా మన్నామని, వాటిని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని అమలు



చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, లేని ఎడల రాబోయే రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో ఉధ్యమం చేపడతామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి,బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు పిన్నింటి వెంకట్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు పాలకూరి దశరథగౌడ్, పోలె సురేష్, గ్రామ బిజెపి నాయకులు బొబ్బల జనార్ధన్‌రెడ్డి, ఇరిగి శివ, నకిరేకంటి రఘుగౌడ్,బొబ్బల మహేందర్‌రెడ్డి,పాలకూరి శ్రీశైలం, కిరణ్ కుమార్ రెడ్డి, ముక్కామల సైదులు,జాజుల రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకంగా ఉండాలి

### ...మల్లం మహేష్

*గట్టుప్పల్,31మార్చి,ప్రభాతవార్త:*



గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకంగా ఉండాలని,గ్రామ సమస్యలపై ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని డివైఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు.ఉగాది,రంజాన్ సందర్భంగా వెల్మకన్నె గ్రామంలో డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారం భించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు యువత దూరంగా ఉండాలని కోరారు.ఐపిఎల్ క్రికెట్ సందర్భంగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంత యువకులను వాటిబారినుంచి రక్షించాలని అధికారులను కోరారు.యువత కులమతాలకు అతీతంగా కలిసి కట్టుగా ఉండాలని, విద్వేషాలకు పోవద్దని,కులమతాల పేరుతో చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న పార్టీలను తిరస్కరించాలని,గ్రామాభివృద్ధే ధ్యేయంగా యువత నడుంభిగించాలని అన్నారు. గ్రామంలోని విద్యావంతులు, మేధావులను స్ఫూర్తిగా తీసుకొని,ఉన్నత స్థానాలలో యువత ఉండాలని, గ్రామానికి మంచి పేరు తేచ్చేలా ఉండాలని సూచించారు.అందరికీ ఉచిత విద్య, వైద్య అందేలా డివైఎఫ్‌ఐ వివిద రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.గ్రామంలో నెలకొన్న వివిద సమస్యలను పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేవిదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,యువతను విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి, మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ,ఉపాధ్యక్షులురావుల వెంకటేష్, తోటి వెంకన్న,క్రీడాకారులు మహేష్,శ్రీను,రమేష్ పాల్గొన్నారు.

# ఈద్గాలో నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

### ...ప్రత్యేక ప్రార్ధనలు

**చింతపల్లి,31మార్చి,ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు చట్ట సవరణబిల్లుకు వ్యతిరేకంగా చింతపల్లి మండల కేంద్రంలోని ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతృత్వంలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గావద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ,మౌనంగా నిరసనలు తెలిపారు.అనంతరం ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనార్టీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయాన్ని పున: పరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్‌బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది.దీనిని ముస్లిం సమాజం,వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే తిరోగమన చర్యగా పేర్కొంది.ఈ బిల్లు వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుందని,వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించింది.ఈ నిరసన తెలంగాణలోని మైనార్టీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆంధోళనలు ,వ్యతిరేకతను హైలెట్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముస్లిం మైనార్టీ కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి

### ...రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

### ...ఢిల్లికి బయలుదేరిన ఆనగంటి కృష్ణ బృందం




**మునుగోడు,31మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ శాసన సభలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో ఏప్రిల్ 2న చేపట్టబోయే ధర్నాకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బృందం ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ సోషల్ కన్వీనర్ సురిగే నరసింహ, చెరుకుపల్లి వెంకటయ్య,బాసరాజు యాదగిరి, గోసుకొండ శంకర్,చెరకు సైదులు,మాదగోని మల్లయ్య,చెరకు శంకర్,గోసుకొండ మల్లేష్, బత్తుల నాగరాజు,నాతి రాము,కొండూరు మల్లిఖార్జున్,చికిలమెట్ల నరసింహ, గోస్కొండ కృష్ణయ్య,నాగరాజు,సైదులు,లింగస్వామి ,పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంట్రాక్టర్

**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:** నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన మునుగోడు ముద్దుబిడ్డ, కామ్రేడ్ నెల్లికంటి సత్యంను ఆయన నివాసంలో సోమవారం కాంట్రాక్టర్ కర్నాటి సైదులు, సామాజిక కార్యకర్త కొమ్ము గణేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



# నల్ల బ్యాడ్జీలతో రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు

### ..నజీర్ మౌలానా ఖాస్మి



**కొండమల్లేపల్లి,31మార్చి,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంతోపాటు గుమ్మడవల్లి పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.నెల రోజులపాటు సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత ఆదివారం సాయంత్రం కనిపించిన నెలవంకతో ఉపవాసదీక్ష ముగిసింది. ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి మండల కేంద్రంలోని ఈద్గాలో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో చిన్నారులు,యువకులు,వృధ్దులు వందలాదిగా ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జమియతే ఉలేమా హింద్ మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ ఈద్గాలో నల్లబ్యాడ్జీలతో పవిత్ర రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు చేయాల్సిరావడం బాధాకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలు,వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా పార్లమెంటులో తీసుకువచ్చే బిల్లును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం మతాలమధ్య చిచ్చుపెట్టాలని చూస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఉఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ముస్లింల మనోభావాలను,రావాల్సిన హక్కులకు భంగం కలిగిస్తుందని ఆరోపించారు.రంజాన్ పండుగ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రాముఖ్యతను,విశిష్టతను వివరించారు.ప్రార్ధనలతో అల్లా దీవెనలు పొందాలని వారి ప్రసంగంలో తెలిపారు.అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమనరెడ్డి ఈద్గాకు వచ్చి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.వేమనరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుకు కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా వ్యతిరేకమన్నారు.రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులతోపాటు పరిసన ప్రాంత,గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కూల్ డ్రింక్స్ ను నిషేధించడానికి జే వి వి కృషి అభినందనీయం

సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బుల్ జానీ.
( హైదరాబాద్)



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 31** సోమవారం రోజు నకిరేకల్ పట్టణంలో జె వి వి ఉపశమన కేంద్రం వ రంజాన్ పండుగ ను పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని హైదరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బుల్ జానీ ప్రారంభించి మాట్లా డారు. కార్పోరేటెడ్ శీతల పానీయాలను మానేద్దాం సహజ పానీయాలను సేవిద్దాం అంటూ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కోలా డ్రింక్స్ తో అనారోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టం జరుగు తుందని చెప్పారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ మాట్లాడుతూ వేసవిలో శీతల పానీయాల బిజినెస్ భారీగా జరుగుతోందని కోట్లాది రూపాయలు మల్టీ నేషనల్ కంపెనీలు దోచుకెళ్తున్నాయని చెప్పారు. ప్రపంచం మొత్తంలో ఒక సంవత్సరానికి రెండు కోట్ల టన్నుల రసాయనాలను కూల్ డ్రింక్స్ రూపంలో ప్రజలు తాగుతున్నారని చెప్పారు. ప్రతి లీటర్ కూల్ డ్రింక్ లో 0. 018 0 మిల్లీగ్రాముల క్రిమిసంహారక మందులు ఉన్నాయని... మనదేశం లోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ అనే సంస్థ బయట పెట్టిందని చెప్పారు. ఇలాంటి క్రిమిసంహారక మందుల మోతాదు 0. 0005 మిల్లీ గ్రాములు మించకూడదని, కానీ కూల్ డ్రింక్స్ లో అది 36 రెట్లు ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శీతల పానీ యాలు సేవించడం వల్ల ప్రధానంగా యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జన విజ్ఞాన వేదిక సైన్స్ జిల్లా కార్య దర్శి గంగాధరి భద్రయ్య మాట్లాడుతూ కూల్ డ్రింక్ సంస్థలు అమ్మకాలు పెంచుకునేందుకు సినిమా తారలు ,క్రికెట్ సెలబ్రిటీలతో వ్యాపార ప్రకటనలు ఇప్పిస్తున్నాయని చెప్పారు . శీతల పానీయాలతో ఎనర్జీ వస్తుందని సెలబ్రిటీలు ప్రచారం చేయడంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. తమను అభిమానించే అభిమానులను సినీ తారలు సత్య దూరమైన కూల్ డ్రింక్స్ వ్యాపార ప్రకటనలు చేస్తూ వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . కోలా సంస్థలు చేస్తున్న అసత్య ప్రచారానికి వ్యతిరేకంగా స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, పర్యావరణవేత్తలు, మేధావులు గల మెత్తాలని కోరారు. తెలంగాణలో కూల్ డ్రింక్స్ నిషేధించాలని డిమాండ్ చేశారు. కూల్ డ్రింక్స్ సంస్థల మాయలో ప్రజలు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఒంటెపాక నగేష్, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు చల్లోజు శ్రీనివాస్, బుడిగ సుధాకర్, మూడుదుడ్ల శేషగిరి రేపాల శ్రీనివాస్, ఎండి ఫహీమ్, అజీమ్, రెహమాన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## మైనార్టీ సోదరీ సోదరుమనులందరికీ రంజాన్ శుభాకాంక్షలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 31** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా నకిరేకల్ మండలంలోని ఇస్లాంపూరం , నకిరేకల్ పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు..రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులుగా ముస్లిం సోదర, సోదరీమణులంతా కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం అన్నదివాలా గొప్పవిషయం అన్నారు. భక్తిప్రపత్తులు,ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమ శిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిం సోదర, సోదరీ మణులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి,వారి ఆతిథ్యం స్వీకరించారు.

## రచనలు సమాజాభివృద్ధికి తోడ్పడెలా ఉండాలి

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*

నేటి రచనలు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల లో సోమవారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభ గల వారిని గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సాధించి, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ గా ఉద్యోగం పొందిన వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి, ప్రమోధ సాహితీ సమితి ద్వారా ఉగాది పురస్కారం అందుకున్న కవి, రచయిత లు పాటి మోహన్ రెడ్డి, మిర్యాల ప్రకాష్, ఉపాధ్యాయ వృత్తి నుండి లెక్చరర్ గా ఉద్యోగం పొందిన దాసరి శ్రీరాములు, పలు సేవా కార్యక్రమాలు చేసి



మనం ఫౌండేషన్ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన బొద్దు బాబురావు లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి, ఐతరాజు యాదయ్య, గాదె ఎల్లేష్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, ఏళ్ల మారయ్య ,సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, తిరుపతి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ జీవితాన్ని అధ్యయనం చేయాలి"

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు డా.బెల్లి యాదయ్య



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 31** మంగళవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ఎన్ .ఎస్.ఎస్ విభాగం ఒగోడు గ్రామంలో నిర్వహిస్తున్న వారం రోజులు ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభ సమావేశానికి వహించి డాక్టర్. బిల్లి యాదయ్య మాట్లాడుతూ ప్రజల జీవితాన్ని అధ్యయనం చేయడం,ప్రజలను దగ్గరగా విద్యాలక్ష్యాలతో అనుసంధానించి పరిశీలించడంవిద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్ ద్వారా దొరికిన అవకాశమని, ఒగోడు గ్రామాన్ని పూర్తిగా విద్యార్థులు అధ్యయనం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఈ రోజు సేవ,అధ్యయనం,అవగాహన అనే త్రిగుణాత్మక కార్యాల ద్వారా వాలంటీర్లు గ్రామం నుంచి ఎన్నో విలువైన విషయాలను నేర్చుకోవాలని, గ్రామీణ సమస్యల పరిష్కారానికి పరిశోధనా పత్రాలను రూపొందించాలని డా.బెల్లి యాదయ్య అన్నారు కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి కె.హరిత అనుసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాసాచారి, డా.శంకర్, శ్రీను,సతీష్, శివశంకర్, నర్సింహాచారి ,గ్రామ పెద్దలు సైదయ్య, వీరయ్య, వెంకన్న కార్యాలయ సిబ్బంది , కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రోజుకార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఒగోడు హైస్కూలు ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

దైద రవీందర్



**కేతేపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త మార్చి 31** కేతిపల్లి మండ కేంద్రంతో పాటు మండల పరిధిలో కొర్లపాడు గ్రామం నందు ఈద్గా నమాజ్ (ప్రార్థన) పాల్గొని ఆ యా గ్రామాలలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలరోజులు పాటు కఠిన ఉపాసన దీక్షలు చేసి పవిత్ర గ్రంథం కురాన్ ను పట్టించి భక్తిశ్రద్ధలకు ప్రతిరూపమైన పండుగ ఈ రంజాన్ పండుగ ముస్లిం సోదరులందరూ ఈ పనులను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షి స్తూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి . మోలానా. నజీరుద్దీన్. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ యూసూబు జానీ. మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం. ఎండి నాదం. హఫీజ్. నిజాముద్దీన్. రఫీ. జావిద్. ఎస్ కే జానీ పాషా. అల్తాఫ్. కలీం .మరియు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త** రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లింలకు పలు పార్టీల నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కోనేటి కృష్ణ, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, శీలా రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ఆగు అశోక్ ఉన్నారు.



## నల్లటి కండువాలతో నిరసన

*చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త*



రంజాన్ పండగ సందర్భంగా చిట్యాలలోని ఈద్గా వద్ద ముస్లింలంతా ప్రార్థనలు చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న వక్ఫ్ బోర్డు రద్దు బిల్లుకు వ్యతిరేకంగా మెడలో నల్ల కండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ రద్దు బిల్లును వెంటనే ఉపసంహా రించు కోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడుఇబ్రహీం, అజార్, ఫరీద్, మోలానా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్రను జయప్రదం చేయాలి



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 31** ఏప్రిల్ 12వ తేదీన నల్లగొండలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్రలో హిందూ ధర్మాన్ని పాటించే ప్రజలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల హిందూ యువత పిలుపునిచ్చారు.సోమవారం పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి గుడి దగ్గర హనుమాన్ విజయ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో పట్టణ హిందూ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు

**నల్గొండలో ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన**

**రాష్ట్ర రోడ్లు. భవనాలు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 31** నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు రంజాన్ పండుగ సందర్భంగా ఆయన సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 40 రోజులుగా ముస్లింలంతా పవిత్ర రంజాన్ మాసంలో దీక్షలో ఉన్నారని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి ముస్లిం లందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర మరువలేని ది .దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువ లేనివని అన్నారు.నల్గొండ జిల్లా మతసామరస్యానికి పేరని, హిందూ,ముస్లింలు, క్రైస్తవులు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.నల్గొండలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండా లి . నల్గొండ పట్టణంలోని దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి తాను గత 25 సంవత్సరాల నుండి తాను ఎంతో కృషి చేస్తున్నా ను .ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా . ఈ దర్గాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇటీవల నల్గొండ పట్టణంలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40 నుంచి 50 వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశా ము. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ,ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని తెలిపారు. పెద్దవారు, వృద్ధులు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు రూ.100 కోట్లతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని . టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తు న్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవు తున్నాయన్నారు. నల్గొండ లో ముస్లింల సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ తదితర ప్రభుత్వ సంస్థలలో ఔట్సో ర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిపై అర్హులైన ముస్లిం అభ్యర్థులను నింపేందుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా జిల్లా కలెక్టర్ కు ఇదివరకే ఆదేశించడం జరిగిందని ఆయన ఇది సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు.దేశంలో విభిన్న మతాలు, కులాలు, ఎన్నో జాతులు ఉన్నాయని అన్నారు. దేశ ఐక్యత కోసం ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర నిర్వహించారని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్ద మౌలానా ఏహసానుద్దీన్ ను మంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లాలో హిందూ, ముస్లిం లందరూ సోదర భావం తో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఈద్గా కమిటీ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు




## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 31** మంగళవారం నాడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా. పట్టణంలోని పలువురు ముస్లిం సోదరులను మరియు ముస్లిం మత పెద్దల నివాసాల వద్దకు వెళ్లి.. వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా వారు భూపాల్ రెడ్డి ని సాదర పూర్వకంగా ఆహ్వానించి..ఆత్మీయ ఆలింగనం చేసుకొని స్వీట్లు తినిపించారు.తీలిలీ రాష్ట్ర నాయకులు.. నిరంజన్ వలి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్, మారగోని గణేష్, రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, రెగట్టె మహేందర్ రెడ్డి,సురేష్ రెడ్డి,సయ్యద్ జాఫర్,మౌలానా బషీర్,అబ్రార్,మైనారిటీ విభాగం అధ్యక్షులు, అన్వర్ పాషా,ఖోమేజ్,సోహెల్, శంషోద్దీన్, నకి హుసేన్, నూర్, ఓవైస్ ద్దీన్, అన్సారీ, ఫర్హాన్, ఫరీద్ తదితరులు వెంట ఉన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 31** జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి!!!!!! సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారిలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వ హించారు.!!!!!! రాజీవ్ యువ వికాసం అమలులో భాగంగా నల్గొండ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని!! జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 22,356 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. నల్గొండ ,మిర్యాలగూడ ల నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని!! ఏర్పాటు చేశామని చెప్పారు.!! మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకు గాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు!!! ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు.!! రాజీవ్ యువవికాసం కిం!!ద స్వయం!! ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా!!! అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల,మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాల లో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు.రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి గాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 18004251442 ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు నల్గొండ జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.!!!!!! అంతకు ముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, ఓబీసీ ,ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్దిదారులకు జూన్ 2న సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉ!!న్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యా లయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని,!! ఇదివరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తు!!ల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతో పాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసు కోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాల యాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పున రుద్ఘాటించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందించ చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు.!!! అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఇతర అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ప్రజాస్వామ్యం వ్యవస్థ విలువలను మీడియా కాపాడాలి

**ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :*



ప్రజాస్వామ్యం విలువలను మీడియా కాపాడాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా విచ్చేసిన ఆయన ను పట్టణం లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి శాలువాల తో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజం దేశంలో మార్పు కోసం సామాజిక విలువల కోసం విప్పాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజంలో విలేకరులు నిజాయితీగా, నిర్భ యంగా వార్తలు రాయాలన్నారు. విలేకరుల కలం ఎప్పుడు అణగారిన, పేద వర్గాలకు అండగా ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా, ప్రభుత్వ పథకాలు దరిచేరేలా కృషి చేయా లన్నారు. దేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త పోరాటాలు చేయడానికి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నిరంతరం పనిచేస్తుంద న్నారు. దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించి అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, దేవరం రామిరెడ్డి, దేనముకొండ శేషం రాజు, బసవోజు శ్రీనివాస చారి, కీతా రామనాదం, రావుల రాజు యాదవ్ కోమరాజు అంజయ్య, ఇందిరాల రామకృష్ణ, దేవరం వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆత్మీయ సన్మానం చేశారు.

# అబద్ధాలతో రేవంత్‌రెడ్డి పాలన చేస్తుండు

*హుజూర్‌నగర్ రూరల్, ప్రభాతవార్త:*



మేనిఫెస్టో లో చెప్పిన హామీ లు అమలుచేయకుండా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలోని ప్రజలను మోసం చేస్తున్నారని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి, నియోజక వర్గనాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కరక్కాయలగూడెం లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఆదివారం జరిగిన హుజూర్‌నగర్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పూర్తిగా అమలు చేయని రైతురుణమాఫీ, రైతుభరోసా, గ్యాస్‌సబ్సిడీ, అన్ని రకాల సన్నవడ్లు పండించిన రైతులకు బోనస్ చెల్లిస్తున్నామని అబద్దాలను మాట్లాడడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులే ప్రచారం చేస్తున్నారని ... సమైక్య ఆంధ్ర రాష్ట్రం లో రైతాంగం 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తే 2014 తర్వాత కెసిఆర్ ప్రభుత్వం కృషి తో కట్టిన కాళేశ్వరం , సీతారామప్రాజెక్ట్, దేవాదుల ప్రాజెక్టుల నీటి లభ్యతతో తెలంగాణ లో 1 కోటి53 లక్షల మెట్రిక్‌టన్నుల సన్నవరి పంట పండిందని చెప్పారు . ఈ వివరాలు ఎక్కడ ఎందుకు చెప్పరో చెప్పాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో కొత్త ప్రాజెక్టుల తో వరిధాన్యం దిగుబడిలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థాయికి ఎట్లా ఎదిగిందో కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. వ్యవసాయం పట్ల మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి కి ఉన్న దూరదృష్టి వల్ల వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదటిస్థానంలో ఉందని గుర్తుచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వ్యవసాయరంగం సంక్షోభంలో పడి 466 మంది రైతులు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. రేవంత్‌ప్రభుత్వం రైతులకు, కౌలురైతులకు, వ్యవసాయ కూలీలకు, ఆటోకార్మికులకు , ఉద్యోగులకు, మహిళలకు, యువకులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అబద్దపు మాటలు అసత్య ప్రచారంతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి భంగపాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కీత ధనమూర్తి , మల్లేపల్లి వీరబాబు , చింతకుంట శీను , కీత కృష్ణ మోహన్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

# విశ్వావసు నామ నూతన సంవత్సరంలో వర్షాలు, పాడి పంటలు పుష్కలం

**- సుదర్శనం ప్రసాదాచార్యులు**

*మేళ్లచెరువు మార్చి 31 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం జరిగిన ఉగాది విశ్వావసునామ నూతన సంవత్సర పంచాంగ శ్రవణంలో వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు భక్తులనుద్దేశించి పంచాంగ శ్రవణ ఫలితాలను వివరిస్తూ నేటి నుంచి నూతన విశ్వావసునామ సంవత్సరంలో సకాలంలో సరిప డా వర్షాలు కురుస్తున్నాయని, పాడి పంటలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. ఈ సంవత్సరమునకు 1.రాజు–సూర్యుడు, 2.మంత్రి–చంద్రుడు, 3. సైన్యాధిపతి– సూర్యుడు, 4.సస్యాధిపతి–గురుడు, 5.ధాన్యాధిపతి– కుజుడు, 6.హర్ఘాధిపతి– సూర్యుడు, 7.మేఘాధిపతి– సూర్యుడు, 8.రసాధిపతి– శని, 9.నీరసాధిపతి–బుధుడు, నవ నాయకులుగా విశ్వావసునామ సంవత్సరమునకు బాధ్యతలు నిర్వహిస్తారని వివరించారు. సూర్యుని వల్ల శౌర్యం, చంద్రుని వల్ల భాగ్యం , కుజుడు వల్ల సకల శుభాలు, బుధుడి వల్ల బుద్ధి వికాసం, గురుడు వల్ల విద్య, శుక్రుడు వల్ల సుఖం, శని వల్ల దుఃఖరాహిత్యం, రాహువు వల్ల కీర్తి, కేతువు వల్ల వంశాభివృద్ధి ల భిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా అభిషేకములు, హారతులు, ఉగాది ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ముకుల పరమేశ్వర చిన్న శివాలయంలో, వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో, సీతారామ ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసి యున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీవిజయగణపతి ఆలయంలో, రామాపురం, రేవూరు, కందిబండ తోపాటు అన్ని గ్రామాల్లో గల దేవాలయాలలో ఉగాది పంచాంగ శ్రవణములు, ఉగాది ప్రత్యేక పూజలు, ఉగాది ఉత్సవములు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, జోస్యుల శ్రీరామ చంద్ర మూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



*మఠంపల్లి. మార్చి 31 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి , చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నృసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మసీదుల్లో, ఈద్గాలలో రంజాన్ ప్రార్థనలు

*మేళ్లచెరువు మార్చి 31 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల మసీదుల్లో, ఈద్గాలలో సోమవారం రంజాన్ ప్రార్థనలు, అన్నప్రసాద వితరణలు, దాన ధర్మ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. వెంకటరామాపురం, వేపలమాదారం, రేవూరు, రామాపురం గ్రామాల్లో గల మసీదుల్లో రంజాన్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమా ల్లో ఖాజా అజ్గర్‌అలీ, మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, షేక్ అబ్దుల్ రహమాన్, షేక్ మోసిన్, మోషన్ బాబా, వెంకటరామాపురం జాన్‌తోపాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరు లు పాల్గొన్నారు.

## వేద పండితులు రాధాకృష్ణమూర్తిశర్మకు ఉగాది పురస్కారం



*మేళ్లచెరువు మార్చి 31 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీసీతారామ ఆలయం అర్చకులు, వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అత్యున్నత ఉగాది పురస్కారం అందించింది. రాధాకృష్ణమూర్తిశర్మ ఆధ్వర్యంలో 76 మహా చండీయాగాలు, కోటి గాయత్రియాగం చేసినందుకు రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు ఉగాది పురస్కారంనకు శర్మను ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల కార్యక్రమాల్లో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమీషనర్ శ్రీధర్ చేతుల మీదుగా రాధాకృష్ణమూర్తిశర్మకు ఉగాది ఉత్తమ పురస్కారం అందించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తిశర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర దేవాదాయశాఖ అధికారుల నుంచి ఉగాది పురస్కారం దక్కడం చాలా సంతోషంగా ఉన్నదని, తనను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మేళ్లచెరువులో జరిగిన అభినందన సన్మానసభలో మండలంలోని అన్ని గ్రామాల వేద పండితులు, ఆలయాల అర్చకులు రాధాకృష్ణమూర్తిశర్మను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాదుని లక్ష్మీ నర్సింహాచార్యులు, రంగభట్టరాచార్యులుతోపాటు అనేక మంది వేద పండితులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన వేములపల్లి కాంగ్రెస్ నాయకులు

*వేములపల్లి, మార్చి 31ప్రభాత వార్త:*

మాలి కాంతరెడ్డి వేములపల్లి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఈ అలయ్ బలయ్ కార్యక్రమంలో ఫసి ,మాజీ సర్పంచులు రెగట్టి రవీందర్ రెడ్డి నాగవెల్లి మాదు మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ పళ్ళ వీరయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న మాజీ వార్డ్ మెంబర్ బొంగర్ల గిరి విళీగి। లీడర్ బొంగర్ల వినోద్ కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి గౌరు రమేష్ పగడాల నాగేష్ ఏలే నాగేశ్వరరావు చల్లబట్ల శ్రీనివాస్ రెడ్డి పుట్టల జాన్ దైద వెంకటేశ్వర్లు



దీజుగిజుల్ పాల్ వెంకట్ రెడ్డి మాతంగి చంటి దైద గిరి పగడాల వెంకన్న పగడాల సుధాకర్ బొంగర్ల సైదులు పుట్టల సుధాకర్ సుమో పుట్టల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలి

*భువనగిరి, మార్చి 31 ప్రభాతవార్త*

రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా



అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హన ఎమ ం త రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

*బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిం్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, చంగల్ వెంకట కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, పిట్టల అశోక్, మంచాల రవికుమార్, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, పొట్ట నవీన్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్, దస్తగిరి, ఎండి మోయిన్, మిట్టు, మస్తాన్, అస్లాం, జక్కి నగేష్, గుంటుపల్లి లక్షీ ్మనారాయణ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

*తుంగతుర్తి మార్చి 31 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సోమవారం ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని ముస్లిములు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గాకు ఉదయమే మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మత పెద్ద మోలానా అబ్దుల్ ఆహాద్ సారథ్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర గ్రంథమైన ఖురాన్ పటనం గావించి ప్రజలందరూ సుఖశా సంతోషాలతో సోదర భావంతో మెలగాలని ఆకాంక్షి ంచారు 30 రోజులు కటోర ఉపవాస దీక్షల అనంతరం తమలో ఉన్న చెడును వదిలిపెట్టి మంచిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు ఈ పండుగ సమాజంలో సామరస్యం సోదర భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు ప్రేమ కరుణ ఐక్యమత్యంతో ప్రజలందరూ సోదర భావం సందేశాలతో సేవా తత్పరణ ఆధ్యాత్మికత వెల్లివిరి సేదే రంజాన్ పండుగ అని అన్నారు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## వక్ఫ్ భోర్డు రద్దు చేయాలనే యోచన రాజ్యాంగ వ్యతిరేకం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)ముస్లిం ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగ బద్ధమైన సంస్థ వక్ఫ్ బోర్డు ను రద్దు చేయాలనే కుట్రలను నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మతోన్మాద బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వ కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నాడు ఈద్గా వద్ద జరిగిన ముస్లిం ల సామూహిక ప్రార్థనల అనంతరం ముస్లిం లకు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాల నుండి భారతదేశంలో ముస్లింల ఆస్తుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న చట్టబద్ధమైన వక్ఫ్ బోర్డు ను రద్దు చేయాలనే నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు దేశవ్యాప్తంగా



నిరసనలకు పిలుపునిచ్చిందని, వారి నిరసనలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ మతసామరస్యం కాపాడడానికి కృషి చేస్తుందని, బిజెపి మాత్రం మతం ఆధారంగా దేశాన్ని విభజించి పరిపాలన చేస్తుందని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని గాందినగర్ ఈద్గా వద్ద ప్రార్థనలకు వచ్చే ముస్లింల కోసం మంచినీటి సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణలను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని పలువురు ముస్లిం నాయకుల నివాసాలకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తా

### -గ్రామశాఖ అధ్యక్షులు గాదె సాయి

*మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త*

అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నూతన గ్రామశాఖ అధ్యక్షులుగాదె సాయి(సైదులు) అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అంబేద్కర్యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా గాదె సాయి(సైదులు),ఉపాధ్యక్షులుగా పొట్టేపంగు సైదులు, బొజ్జ వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా నెమ్మది సైదులు, కోశాధికారిగాగోపాలదాస్ ఏడుకొండలు, ప్రచార కార్యదర్శిగా జిల్లా ఉదయ్‌లతో పాటు గౌరవ సలహాదారులుగా గాదె గురువయ్య,జిల్లా నగేష్, మచ్చ మైసయ్య, బొజ్జ లింగయ్య, పంగ యాదగిరి, జిల్లా శ్రీను, మచ్చ వెంకన్న, బొజ్జ నాగయ్యలను ఎన్నుకున్నారు.

## వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

*మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం, పట్టణంలోని ఈద్గాలలో ఈదుల్ ఫిత్ర్(రంజాన్) నమాజ్ ఘనంగా నిర్వహించారు.ఒక వైపు సంతోషంగా ఈద్గాలకు తరలి వస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లులకు నిరసనగానల్ల రిబ్బన్లు చేతికి కట్టుకొని నమాజ్‌చేశారు. ఈ సందర్భంగా అయా ఈద్గాలలో నమాజ్ చేయించిన ముఫ్తి రియాజ్, ముఫ్తీ ఇమ్రాన్,మౌలానా ఎండి.వలియుల్లా, మౌలానా మగ్ధూం, హాఫీజ్, అక్బర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దురుద్దేశ్య పూర్వకంగా,వక్ఫ్ అస్తులన్నీ స్వాధీనం చేసుకోవాలని దురాలోచనను తిప్పికొట్టేందుకు అలిండియా పర్సనల్ లాబోర్డు , జమైతే ఉలేమాయే హింద్‌పిలుపు మేరకు నిరసన చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా జమైతే అవామ్ అధ్యక్షుడు ఎంఎ సమీఖాద్రి మాట్లాడుతూ వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు.

## రంజాన్ వేడుకలలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్

*తుంగతుర్తి.మార్చి 31. ప్రభాతవార్త*



ప్రేమ. సోదర భావం శాంతికి చిహ్నామే. రంజాన్ పర్వదినం అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని ఈద్గాలో ముస్లింలు నిర్వహించిన రంజాన్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ పండుగ మన సమాజంలో శాంతి సామరస్యం. కరుణ స్ఫూర్తిని పెంపొందించాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో విశ్వశాంతికి అల్లాను ప్రార్థించడం జరుగుతుందని అన్నారు పవిత్రమైన దైవారాధనకు ధార్మిక చింతనకు దైవభక్తికి క్రమశిక్షణకు దాతృత్వానికి రంజాన్ పండుగ ప్రతీక అని ప్రతి ఒక్కరూ మంచినీ పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద మోలానా అబ్దుల్ ఆహాద్ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి జాన్. ఉపాధ్యక్షులు ఎస్కే లాలు. భాష. జానీ. అబ్దుల్. అమీర్. ఉస్మాన్. అటల్ సిర. అలీ సాబ్. జానీ మన్సూర్. ముస్తఫా కరీం. అక్రం తో పాటు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. ఉప్పుల రాంబాబు అశోక్ యాదవ్ మాచర్ల అనిల్ అజయ్ కుమార్. కొండరాజు. ప్రవీణ్ రెడ్డి. మల్లేష్. మంగళపల్లి నాగరాజు. వంశీ యాదవ్ పాల్గొన్నారు

# ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని ప్రతి ఓటర్ కు చేర్చాలి

నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త

ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని ప్రతి ఓటర్ కు చేర్చాలని ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమాల సూర్యాపేట జిల్లా కన్వీనర్ సాతులూరిహను మంతరావు కోరారు ఆయన సోమవారం నేరేడుచర్ల లోనిబిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం మేధావుల తో కమిటీని ఏర్పాటు చేసి దీనిపై చర్చాంశాలను ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఓటర్ వరకు చేరవేయాలి



అని, ఈ విధానం వలన భారతదేశం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని దీనిని అందరికీ అర్థం అయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేస్తూ ఓటర్ మద్దతు కోరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు మాజీ మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయ్ కుమార్, పట్టణ మండల కన్వీనర్, కో కన్వీనర్లు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, బిజెపినాయకులు తాళ్లూరు రమేష్ ఉరిమిళ్ళ రామ్మూర్తి, జూలురి అశోక్, అంబటి నాగేశ్వరరావు, పుల్లెంల సతీష్, నాయకులు కాలం నాగయ్య, వేము శంకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గంధం శావయ్య, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాల్వ సైదులు, కాంపల్లి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు.

మఠంపల్లి. మార్చి 31 ప్రభాతవార్త.



మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఉదయాన్నే ఈద్గాల వద్ద మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని పెదవీడు రఘునాథపాలెం గుండ్లపల్లి చౌటపల్లి యాతవాకిళ్ళ వరదాపురం గ్రామాలలోని మసీదుల వద్ద మత పెద్దలు ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేసి రంజాన్ రోజున ఉపవాస దీక్షలు విరమించి ముస్లిం సోదరులు విరివిగా దానధర్మాలు చేస్తారు ఈ పండుగ రోజున దానధర్మాలు చేస్తే నరక బాధలు ఉండవని స్వర్గలోకం ప్రాప్తిస్తుందని విశ్వాసం అందరూ పండగ రోజు ఆనందంగా ఉండాలని పేదలకు ఎవరికి తోచిన విధంగా వారు దానధర్మాలు నిర్వహించాలనిరంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని ఆయన అన్నారు మండల కేంద్రంలో జరిగిన రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆ దూరి స్రవంతి కిషోర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



హుజూర్ నగర్ టౌన్, మార్చి 31, ప్రభాతవార్త:

రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకొని పట్టణంలోని లింగగిరి రోడ్ లో గల ఈద్గా వద్ద హుజూ ర్ నగర్ నియోజక వర్గం లోని పలు గ్రామాల ముస్లిం సోదరులు 30 రోజుల ఉపవాసం తర్వాత నిర్వహించుకునే రంజాన్ ఈద్ఉల్‌ఫితర్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈద్గా వద్ద ముస్లిం సోద రులందరూ పండుగ నమాజ్ నిర్వహించి ఒకరినొకరు అలింగ నము చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం మతపెద్ద ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్ రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాం క్షలు



తెలియజేశారు. ఈ సంద ర్భంగా పలు పార్టీల నాయకులైన అట్లూరి హరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపదాసు కృష్ణ గౌడ్, ఎస్సై జి ముత్తయ్య, తదితర పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద కలిసి రంజాన్ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ వేడుకల్లో ముస్లిం మైనార్టీ నాయకులు మన్సూర్ అలీ, బాజీఉల్లా, సైదా మేస్త్రి,అజీజ్ పాషా, రహీం, షఫీ, జానీ పాషా అక్బర్, నవాబ్ జానీ, యాసీన్, బికన్ సాబ్, ముస్తఫా తదితరు లు పాల్గొనగా, పోలీసు బృందం ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు ఎఎస్ఐ రమేష్, సిబ్బం ది పాల్గొన్నారు

## సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



గరిడేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :

సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వామ్యులు కావాలని తద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలని గరిడేపల్లి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెంలో చెనగాని వెంకట నరసయ్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సమాజంలో తీరికలేని దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరు కొద్దిగా సామాజిక సేవలో పాల్గొనాలని ఆయన కోరారు. సమాజంలో ఎలాంటి సేవ అయినా చేయవచ్చని ద్వారా మానసిక ప్రశాంతత ఇతరులకు ఆదర్శంగా నిలిచే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. సేవ చేసే వారిని అందరూ ప్రోత్సహించి తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కీతవారిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, చింతకాయల సైదులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నగాని మహేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

గరిడేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త



:మండలంలోని పొనుగోడు, కీత వారి గూడెం గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొనుగోడులో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సహకార బిల్లును వ్యతిరేకిస్తూ గ్రామంలో ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. కీతవారిగూడెంలో మాజీ ఎంపిటిసి చాంద్ మియా ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కే జానీ నాగుల మీరా, రఫీ, మతిన్, నజీర్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగ



నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణము మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, నేరేడుచర్ల ,పాలకిడు,గరిడేపల్లి మండలాల నుండి ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి స్థానిక మిర్యాలగూడ రోడ్డులోని ఈద్గా వద్ద ప్రత్యేక నమాజ్ చేశారు, అనంతరం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు వచ్చి ఒకరినొకరు ఆ లింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ముస్లింలు మతాలకతీతంగా స్నేహితులకు సేమియా పంపిణీ చేసి విందులకు ఆహ్వానించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీందర్ సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షి ంచారు

## ఉచిత డయాబెటిక్ శిబిరం



నేరేడుచర్ల మార్చి31 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు, సుమారు 130మందికి ఉచితంగా డయాబెటిక్ బిపి పరీక్షలు చేశారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి , జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు , క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి కర్రీ సూర్యనారాయణ రెడ్డి చిత్రం విశ్వనాథం మూలగుండ్ల వెంకట్ రెడ్డి బసవ కోటేశ్వరరావు చిలక రాజు శ్రీను ల్యాబ్ రవి మాజీ ఎంపీటీసీ పోరెడ్డి రామిరెడ్డి పద్మ కొణతం ప్రతాపరెడ్డి పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి గజ్జల కోటేశ్వరరావు వెంకన్న శ్రీను పోరెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

గరిడేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :



గ్రామాల అభివృద్ధి లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో సోమవారం ఆయన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పిఎసిఎస్ గోదాం వరకు సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి కృష్ణ, ముత్తినేని సుబ్బయ్య, చింతకాయల సైదులు యాదవ్, ముత్తినేని సురేష్, బాల్ దూరి అంజయ్య, ముత్తినేని సోమయ్య, షేక్ సైదా హుస్సేన్, కీత పెద్దమట్టయ్య, జుట్టుకొండ అంజయ్య, చిన్న నరసయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, మీరా, కోటేశ్వరరావు, సైదా నాయక్, ఉపేందర్, వెంకట నరసయ్య, సైదులు, వెంకన్న, రంగయ్య, వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాపూజీ రజక సహకార సంఘం ఎన్నిక

**ఆలేరు మార్చి 31 ప్రభాతవార్త**



ఆత్మలేరు మండలం కొలనుపాక గ్రామం లో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మామీడాల బాలమల్లేష్, ఉపాధ్యక్షులు గా మామిడాల బాబు, గణేష్,ప్రధానకార్యదర్శి లు గా మామిడాల శంకర్,కోశాధికారి గా మామిడాల భాను చందర్,సహాయ కార్యదర్శి జీడిగారి నాగరాజు,కులం పేద్ద లు మామిడాల మైసయ్య బండి బాలరాజుగౌరవ సలహాదారూలు మామిడాల సోమయ్య, ,మామిడాల నర్సింహులు, మామిడాల కిష్టయ్య,అంజయ్య,డైరెక్టర్లు గా: నిమ్మల రాజయ్య, మామిడాల భిక్షపతి, దర్బాయి మైసయ్య,మామిడాల సాగర్, సంధుల యాదగిరి లచ్చు భాస్కర్ ,అబ్బుగారి శంకర్ ,అమ్మగారి నర్సయ్య, బండి శంకర్, కలకోటి నర్సింలు, ఏదునూరి భాస్కర్, ఎర్ర గణేష్ ,గజం సాయిలు, రేణికుంటా అంజయ్య,జీడిగారి నాగరాజు, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. రజక సంఘం బలోపేతం కు కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి

**తుర్కపల్లి ,మార్చి 31 ప్రభాతవార్త**



గ్తుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూటి రామయ్య గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు తూటి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

## ఘనంగా రంజాన్ పండుగ



**తుర్కపల్లి, మార్చి 31 ప్రభాతవార్త**

త్తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బురాన్, జహంగీర్ ,యూసుఫ్, యాకూబ్, ఖదీర్ ,ఖలీల్, నజీర్ ,సలీం, చాంద్ పాషా , ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు

**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:**

రంజాన్ పవిత్రమాసంలో ఉపవాస దీక్షల అనంతరం ముస్లిం సోదరులకు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాయ్ బలాయ్‌తో కులమతాలకు అతీతంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్న ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలుపుతూ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,నల్లగంటి మల్లేష్,గండూరి జనార్ధన్,ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజాహిద్,ఖమ్రూ,ఖలీల్,సాదక్,హైమద్,జావీద్, నిరంజన్ అలీ,ఎజస్,వహాద్,ముజ్జు,జమీల్,లతీఫ్,రజీద్దీన్,గౌస్,రహీంబాబా,కరంట్ శేరిఫ్,జన్ను, సమీర్,ముజిబ్,బషీర్,వాసిం,సజ్జు,నాసర్, జాఫర్,అలిం,గౌస్, అఖిల్,ఇమ్రాన్, అజిమ్,అదిల్, సర్వర్,ఫెరోజ్,జావీద్, జబ్బార్, సత్తార్,బాబుల్, హాశం,యువత,తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ I ఫలితాల్లో సత్తా చాటిన సబిత

**తుర్కపల్లి ,మార్చి 31 ప్రభాత వార్త**



త్తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాకు చెందిన ధరావత్ హరినాయక్, శాంతల మూడో కూతురు సరిత గ్రూప్ 1 లో 303వ ర్యాంకు సాధించి సత్తా చాటింది. వివరాల్లోకి వెళితే రామోజీ నాయక్ తండాకు చెందిన సబిత బానోతు సంతోష్ తో వివాహమై భర్త, అత్తమామల ప్రోత్సాహంతో 2015లో బీటెక్ పూర్తి చేసి రెండేళ్లపాటు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేశారు. ఆ తర్వాత కలెక్టర్ కావాలన్న లక్ష్యంతో పోటీ పరీక్షలకు హాజరయ్యారు. 2019లో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించారు. 2024 చివర్లో గ్రూప్ 4 లో వార్డు ఆఫీసర్గా ఉద్యోగానికి ఎంపికై విధులు నిర్వహించారు. అనంతరం గ్రూప్ 1 లో రాష్ట్రస్థాయిలో 303 వ ర్యాంకు, మల్టీ జోన్ 2 మహిళా విభాగంలో 7వ ర్యాంకు, ఎస్సి కోట జనరల్ లో 14వ ర్యాంకు సాధించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో పుట్టి, ఉన్నత చదువులకు పేదరికం అడ్డురాదని నిరూపించిన సబితను ఆడబిడ్డలు ఆదర్శంగా తీసుకోవాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు

## మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది



**ఆలేరు, మార్చి 31 ప్రభాతవార్త**

ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం ఆలేరు పట్టణంలోని ఈద్గా లో ముస్లిం సోదరులకు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు పట్టణంలో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మాజి ఎంపీటీసీ ఎండి జాను ఉద్దీన్, ఖలీల్,ఎండీ అమీర్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, పోరాళ్ల సత్తిష్, తుంగ కుమార్, ఎండీ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యం



**ఆలేరు మార్చి 31 ప్రభాతవార్త**

ముస్లిం మైనారిటీల అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమని అయింది అని ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆలేరు పట్టణం రామ్ శివాజీ నగర్ లో బిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు ఎండీ గోరేమియా నివాసం లో హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, టిఆర్ఎస్ పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, గత 10 ఏండ్ల లో వారి సంక్షేమం అభివృద్ధి నిదర్శమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సెక్రటరీ జెనరల్ కుండె సంపత్, మాజి డైరెక్టర్ పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, బీదని మధు, సారాబ్ సంతోష్, పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, ఎండీ జమాల్, ఫయాజ్, అబ్బాస్, దయ్యాల సంపత్,సంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## రంజాన్ పండుగ వేడుకలు



**రాజపేట, మార్చి 31 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలను విరమించి రంజాన్ పండుగ రోజు వేకువ జామున కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు సామూహికంగా జరుపుకొని పేదలకు వస్తువులు, నగదు, బట్టలను దానం చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో కే నాగవేణి, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఇతర నాయకులు ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఓబిసి అధ్యక్షులు బొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమగాని బాలు, పోలీసులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా 30 రోజుల ఉపవాస దీక్షలను విరమించారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఇంటింటి సర్వే

**రాజాపేట, మార్చి 31 ప్రభాతవార్త**



ఎస్. ఆర్. జూనియర్ కళాశాల ఆలేరు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం ఆరవ రోజు సోమవారం రఘునాధపురంలోని 100 కుటుంబాల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న వాళ్ళందరూ అప్లై చేసుకోవాలని, చదువు మధ్యలో ఆపకుండా కొనసాగించాలని తెలియజేస్తూ, ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య, చేస్తున్న వృత్తి, చదువు ఇట్లాంటి వివరాలని సేకరించారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్స్, ప్రోగ్రాం ఆఫీసర్ సింగం అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది



**తుర్కపల్లి ,మార్చి 31 ప్రభాతవార్త**

క్తార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. సోమవారం ఇక్కడ సిపిఐ కౌన్సిల్ సమావేశాన్ని భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి ్మ పథకం ఇవ్వాలని, పాడి రైతులకు పెండింగ్ ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, గుంటుపల్లి సత్తయ్య ,వల్లపు భగవాన్, దాసరి బాలయ్య, గుగులోతు పకీర నాయక్ ,సక్కు నాయక్, ఆకుల బాలకృష్ణ, కసర బోయిన బక్కయ్య పాల్గొన్నారు

# పట్టణ కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

*తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో మరియు మున్సిపాలిటీ కేంద్రంలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు ఈద్గా వద్దా ముస్లింలు సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అందులో భాగంగా తిరుమలగిరి పట్టణ పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పట్టణ కేంద్రంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరుల ప్రార్థన అనంతరం వారిని అలింగనం చేసుకుని వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి స్వీయ క్రమశిక్షణకు ఉత్తమ సమయంగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ



జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కొంపల్లి రాము గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, 14వ వార్డు ఇంచార్జ్ పత్తి పురం సుధాకర్, గిలగత్వ రాము గౌడ్ కాంగ్రెస్ నాయకులు మాసంపల్లి మోహన్, బేతు లింగయ్య, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

*.నూతనకల్.. మార్చి 31 ప్రభాత వార్త.*



.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం ఫై గంట బిక్షం దాసరి లచ్చుయ ఎలాగబోయిన లింగయ్య గంట పూలయ్య బట్టు మధు గంట ఉప్పలయ్య బూరెడ్డి కృష్ణ రెడ్డి బోయిని మల్లేష్ బట్టమేకల సోమయ్య బుర్ర రాంబాబు బొయిని అంజయ్య శిల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేత

*.నూతనకల్.. మార్చి 31 ప్రభాత వార్త*



మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన వనం కావ్య భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తన తోటి మిత్రులు (2018 2019 బ్యాచ్) పదవ తరగతి విద్యార్థులు 28 వేల రూపాయలను సోమవారం ఆర్థిక సహాయంగా అందజేశారు.కావ్య అతి చిన్న వయసులో తన భర్తను కోల్పోవడం బాధాకరమని, అన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మనీషా, గంగోత్రి, కావ్య, ప్రవీణ్, సందీప్, గణేష్, గోవర్ధన్, గిరి, జగదీష్, పవన్, శివ, సాయి, ఉదయ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

*తుంగతుర్తి, మార్చి 31 ప్రభాతవార్త*

మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం, కొందరు.. పెళ్లిళ్లు చేసుకొని మరికొందరు ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు.. ఆ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి లో సోమవారం 1990 91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ కలయిక కు ప్రాథమిక పాఠశాల వేదికైయింది.ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది చిన్ననాడు మనతో చదువుకున్న



దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలానే ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్లు.. అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.

# అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని గ్రామస్తుల నిరసన

*నాగారం మార్చి 31 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని వర్తమానుకోట పాటి మీద గూడెం లో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమిస్తూ ఇంటి నిర్మాణం చేపట్టడంతో అదే కాలనీలో నివాసముంటున్న గ్రామస్తులు సోమవారం స్వీయ నిర్బంధనం చేసుకొని వినూతన పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వీధి రెండు చివర్లను కంపచెట్లతో మూసివేశారు. అనంతరం మాట్లాడుతూ రవాణా సౌకర్యం కోసం వీధిలో నివాసం ఉంటున్న వారు ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడు రెండు ఫీట్ల స్థలాన్ని రోడ్డుకు వదిలేసి నిర్మాణం చేపట్టినామని తెలిపారు. కానీ బుర్ర సత్తయ్య అనే వ్యక్తి రోడ్డుని రెండు ఫీట్లు ఆక్రమిస్తూ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో వీధిలో సిసి రోడ్డు మురికి కాల్వ నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో కి ఫిర్యాదు చేసినామని వారు తెలిపారు. ఇట్టి విషయం పై విచారణ చేపట్టిన ఎంపీడీవో నామమాత్రపు విచారణ చేసి ఆక్రమణదారునికి వత్తాసు పలకడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వీధి ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు. రోడ్డు ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రోడ్డు ఆక్రమణ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో బట్టు కొమురెల్లి గంట బిక్షం దాసరి లచ్చుయ ఎలాగబోయిన లింగయ్య గంట పూలయ్య బట్టు మధు గంట ఉప్పలయ్య బూరెడ్డి కృష్ణ రెడ్డి బోయిని మల్లేష్ బట్టమేకల సోమయ్య బుర్ర రాంబాబు బొయిని అంజయ్య శిల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ షాక్ కు గురైన కృష్ణారెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*నూతనకల్... మార్చి 31 ప్రభాత వార్త*



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కొనతం కృష్ణారెడ్డి విద్యుత్ షాక్ గురి కావడంతో సోమవారం శిల్పకుంట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ని ఓ ప్రైవేట్ హాస్పటల్లో వారిని పరామర్శించి మాట్లాడుతూ ఎండిపోతున్న పొలాలను కాపాడుకోవడానికి రైతులు రాత్రి పగలు కష్టపడుతూ పొలాల వద్దనే ఉంటున్నారని ఓల్టేజ్ సమస్యల వల్ల ట్రాన్స్ఫారం ఫీజు మార్చే ప్రయత్నంలో కృష్ణారెడ్డి విద్యుత్ షాక్కు గురైనట్లు వారు తెలిపారు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిక్కి బుచ్చయ్య గౌడ్ బాణాల సత్యనారాయణ రెడ్డి బత్తుల విద్యాసాగర్ బత్తుల విజయ్ పులుసు లింగ మల్లయ్య తొట్ల శ్రీను వెంకట గాంధీ గురువయ్య తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి



*నూతనకల్.. మార్చి 31 ప్రభాతవార*

.మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి సోమవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి, పవిత్ర గ్రంథం అయిన కురాన్ ను పఠించి, ఉపవాస దీక్ష అనంతరం జకాత్ పేరుతో సాటివారిని ఆదుకునే దయా గుణాలకు,భక్తిశ్రద్ధలకు ప్రతిరూపమైన పండుగయే ఈ రంజాన్ పండుగ అని, సమాజంలో సోదర భావాన్ని, ఐక్యతను, సహృదయాన్ని పెంపొందించే పండుగ ఈ పండుగ అని అన్నారు. ముస్లిం సహోదరులందరూ ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షి స్తూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, బొడ్డు పెళ్లి అంజయ్య భూ రెడ్డి సంజీవరెడ్డి మొగుళ్ల వెంకన్న చురుకంటి చంద్రారెడ్డి నెల్లుట్ల మహేష్ మేడిపల్లి అశోక్ ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి లింగయ్య ఉపేందర్ మురళి కేశవాచారి షేక్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామంలో ఇరువర్గాల ఘర్షణ

### దాడిలో 6 గురికి గాయాలు , 5 బైకులు దగ్ధం
### పలు ఇళ్ళలో గృహోపకరణాలు ధ్వంసం
### పరారీలో ఉన్న ఇరు వర్గాలు
### ఉద్రిక్తతల నేపథ్యంలో ఘర్షణలు జరగకుండా
### పికెట్ నిర్వహిస్తున్న పోలీసులు

చింతలపాలెం,మార్చి31,ప్రభాతవార్త





:సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కిష్టాపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.సోమవారం కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఘటనా స్థలాన్నీ సందర్శించారు.ధ్వంసమైన ఇండ్లు,ఫర్నిచర్,వాహనాలను పరిశీలించారు.బాదితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామంలోని క్రికెట్ ఆట వద్ద సుల్తాన్ , జమాల్ సైదా ఇద్దరు యువకుల మధ్య జరిగిన స్వల్పఘర్షణ జరిగింది.ఘర్షణను పెద్దలు జోక్యం చేసుకోవడంతో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఆధిపత్యపోరుకు దారి తీసింది. దీంతో గ్రామంలోని కొందరు రెండు వర్గాలుగా విడిపోయి దాడులు చేసుకున్నారు.ఈ దాడుల్లో 6 గురుకి తీవ్రగాయాలు అయ్యాయి.గాయాలైన వారిని ప్రయివేటు ఆసుపత్రులకు తరలించారు.ఇరువర్గాలకు చెందిన ద్విచక్రవాహనాలు , ఇండ్లలోని ఫర్నిచర్ ద్వంసం అయ్యాయి. ఇరువర్గాలకు చెందిన 20 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు అదుపులోకి వచ్చే వరకు పికెట్ నిర్వహిస్తామని చెప్పారు.ఆయన వెంట సీఐ రజితరెడ్డి, ఎస్ఐ అంతిరెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఈద్ - ఉల్ - ఫితర్ (రంజాన్) వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో ముస్లింలు సోమవారం ఆనందోత్సాహాల మధ్య రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు ఆదివారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారు చేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్ – ఉల్ – ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫీత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా నజీర్, ఖాయముద్దీన్, ఎండి. సాబీర్, గులాం హుస్సేన్, ఎంఏ. హుస్సేన్, ఎండి. జాకీర్, ఎండి. నజీర్, జమ్మికుంట మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్, ఈద్గా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్, హుస్సేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త//



వీర్నపల్లి మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామంలో సోమవారం రోజు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును భూక్య ప్రవీణ్ కు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భూక్య విట్టల్ నాయక్, భూత్ అధ్యక్షులు రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవ్ సింగ్ నాయక్, హరి సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రంజాన్ పురస్కరించుకొని ఈద్గా లో మత గురువు ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అలాయ్ బలాయి చేస్తున్నారు. పలువురు రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

భువనగిరి, మార్చి 31 ప్రభాతవార్త



:రంజాన్ పండగనుముస్లింలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగాజరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నాపెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనంచేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలుతెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంసభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు ముస్లిం సోదర లకు ప్రత్యేక శుభాకాంక్షలు తె లి పా ర ు . అ లా గే జి ల్లా ప రి ధి లో ని వ ె ా త ్యా క ర ు , ,చౌటుప్పల్,అడ్డగుడూరు,గుండాల,ఆలేరుతదితరమండలాల పరిధిలోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## మైసమ్మ తల్లికి కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమం

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామాంలో ప్రతి సంవత్సరాం తెలుగు నూతన సంవత్సరాం ఉగాది పండుగ మరుసటి రోజు నిర్వహించే మైసమ్మ తల్లి ఉత్సవాలను సోమవారం రోజు మైసమ్మ తల్లి భక్తురాలు జ్యోతి బాయి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మండపం వద్ద కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి పూజ కార్యక్రమనికి మండలంలోని వివిధ గిరిజన గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో రంగంపేట స్వాములు, ఎర్రగడ్డ తండా గ్రామ ప్రజలు బానోత్ పంతులు, మాలోత్ గంగారాం, భూక్యా జగ్మాల్, బానోత్ రాజు, బానోత్ శ్రీనివాస్, బానోత్ మోహన్, రమేష్,భీంజి, తిరుపతి,రాజు, సంగు,బంతిలాల్, జలపతి, నవీన్, కిషోర్, గజన్,మహిళలు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శి)లకు చెంది!!న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓ బి ఎమ్ ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో కార్యాలయం,మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

గంభీరావుపేట,ప్రభాతవార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులకు సోమవారము భూమి పూజ నిర్వహించారు. గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామానికి రూ. 5 లక్షల రూపాయల మంజూరు కాగా అట్టి పనులకు భూమి పూజ చేశారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. కుల సంఘ భవనాలు, ఇతరత అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి శాఖ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు దేవేందర్ యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, శ్రావణ్ యాదవ్, కోడి రమేష్, హనుమాన్లు, గణేష్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, గుర్రపు నాగరాజు, అన్వేష్ భాస్కర్ రెడ్డి, చంద్రం యాదవ్, మాజీ సర్పంచ్ అల్లే సత్యం లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మైనార్టీల అత్యంత పవిత్రమైన ఈద్‌ఉల్‌ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గాలో మైనార్టీ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుకలలో రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని పాల్గొన్నారు. రంజాన్ పురస్కరించుకొని పలువురు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకలలో పెద్ద ఎత్తున మైనార్టీ సహోదరులు పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

## స్వీయ జాగ్రత్తలు పాటించాలి

## అప్రమత్తత అవసరం

## జిల్లా ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



అప్రమత్తత, అవగాహన ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చు, భయమే పెట్టుబడిగా సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పి నరసింహ తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా? మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్1930 కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలని కోరారు. ఏ బ్యాంక్ ఉద్యోగి కూడా ఖాతాదారునికి ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, ఏటీఎం, ఓటిపి, పిన్ లాంటి వివరాలు అడగరు అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయి అని అపరిచితులు చెప్పితే నమ్మవద్దు, ఫోన్ కు, మెయిల్ కు, సోషల్ మీడియా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రాం లాంటి మాధ్యమాలలో వచ్చే మెస్సేజ్ లు, బ్లూ లింక్ లు అనుసరించి డబ్బు పెట్టుబడులు పెట్టవద్దు. బహుమతులు వచ్చాయి, తక్కువ వడ్డీకి లోన్ అందుబాటులో, తక్కువ రేటుకు వస్తువులు వాహనాలు ఉన్నాయి, మంచి ఉద్యోగాలు ఉన్నాయి అని చెప్పి ప్రాసెసింగ్, రిజిస్ట్రేషన్ కు ఫీజు కట్టాలి అని చెప్పితే నమ్మి డబ్బులు చెల్లించవద్దు అని కోరారు.. ఇలాంటి వాటి వెనుక సైబర్ మోసగాళ్ళు ఉంటారు అని గుర్తించాలి. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి, అప్రమత్తత, అవగాహన ద్వారానే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని, సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోనే (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేయడం ద్వారా స్కామర్ అకౌంట్ను ఫ్రీజ్ చేసి పోయిన డబ్బు రికవరీ సులభతరమవుతుందని తెలిపారు. అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు అన్నారు. ఓఎల్ఎక్స్ లాంటి వాటిల్లో ఆర్మీ సోల్డర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు. ఈజీ రిటర్న్లు, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు. పాస్వర్డ్, ఓటీపీ వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు. బ్యాంక్ లో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తాం అంటే ఎవ్వరికీ ఆధార్, బ్యాంక్ ఖాతా, ఏటీఎం, ఓటిపి లాంటివి చెప్పవద్దు అన్నారు. గరిడేపల్లి మండలానికి చెందిన ఒక వ్యక్తికి ముంబై సిబిఐ అధికారులం అంటూ ఫోన్ చేసి మీరు అమ్మాయిల అక్రమ రవాణాకు సంబంధించి కేసులో ఇరుక్కున్నారు ఆధారాలు మా వద్ద ఉన్నాయి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తామని బ్లాక్ మెయిల్ చేసి సుమారుగా 18 లక్షల రూపాయలని అతని నుండి వసూలు చేశారు. కోదాడకు చెందిన ఒక వ్యక్తికి ఫోన్ చేసి మీకు లాటరీ వచ్చినది, మీ బ్యాంకు నందు వ్యక్తిగత వివరాలు సరిగా లేవు, వివరాలు నమోదు చేయాలి ఆధార్ నంబర్ ఓటిపి నంబర్ చెపితే నమోదు చేస్తాం అంటే నమ్మి వివరాలు చెప్పగా సైబర్ మోసగాళ్ళు 1 లక్ష రూపాయలు అకౌంట్ నుండి బదిలీ చేసుకున్నారు. అర్వపల్లి కి చెందిన ఒక వ్యక్తి భారత్ గ్యాస్ డీలర్ షిప్ గురించి ఆన్లైన్ నందు సెర్చ్ చేశారు. కొద్దిసేపటి తర్వాత ఫోన్ చేసి మేము భారత్ ఆయిల్ కంపెనీ నుండి మాట్లాడుతున్నాను, మీకు డీలర్ షిప్ ఇస్తాము సర్వీస్ ఛార్జ్ అవుతుంది అంటే డబ్బు పంపుతాడు. మళ్ళీ కాల్ చేసి రిజిస్ట్రేషన్, డీలర్ షిప్ దీదీ కట్టాలి డబ్బులు పంపాలి అంటే అనుమాన వచ్చి అకౌంట్ చెక్ చేసుకుంటే 39 వేల రూపాయలు పోయినట్లు గుర్తించి బాధితుడు సైబర్ సెక్యూరిటీ సెల్ కు పిర్యాదు చేశారు. మఠంపల్లికి చెందిన ఒక వ్యక్తికి ఇంస్టాగ్రామ్ ద్వారా లింక్ పంపించి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయంటూ నమ్మించి వ్యక్తిగత వివరాలు తీసుకొని ప్రాసెసింగ్ కోసం, రిజిస్ట్రేషన్ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అంటే డబ్బులు చెల్లిస్తారు. సంస్థ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పిర్యాదు చేశారు. ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన ఒక యువకునికి సైబర్ మోసగాళ్లు ఫోన్ చేసి మీకు ధని యాప్ ద్వారా 5 లక్షల రూపాయల లోన్ శాంక్షన్ ఐనది ప్రాసెసింగ్ కోసం డబ్బులు అడగగా 10 వేలు పంపించాడు, మళ్ళీ డబ్బులు అడగగా మోసపోయినట్లు గుర్తించాడు. ముందుగా సోషల్ మీడియా అకౌంట్ ద్వారా బంధుత్వం తెలుసుకొని సూర్యాపేట టౌన్ కు ఒక వ్యక్తికి ఫోన్ చేసి మామయ్య నేను ఫలానా వ్యక్తిని మాట్లాడుతున్నాను తమ్ముడికి యాక్సిడెంట్ అయినది అర్జెంటుగా డబ్బులు కావాలి హాస్పటల్లో కట్టాల్సి ఉంది అంటూ తొందరపెడుతూ ఏడుస్తూ నమ్మించగా ఎలాంటి ఆలోచన చేయకుండా సదరు వ్యక్తి 30 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించాడు. బాధితుడు తర్వాత వివరాలు తనిఖీ చేసుకోగా మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారని అన్నారు. సూర్యాపేట రూరల్ పరిధిలో ఒక వ్యక్తికి ఫోన్ చేసి కేరళ లాటరీ సంస్థ నుండి మాట్లాడుతున్నాము 100 రూపాయలు కట్టి లాటరీ తీసుకుంటే మీకు బహుమతి వచ్చే అవకాశం ఉంది అని నమ్మించి వంద రూపాయల లాటరీ తీపించి మరునాడు ఫోన్ చేసి మీకు లాటరీ తగిలినది డబ్బులు చెల్లిస్తే మీ అకౌంట్లో లాటరీ నగదు జమ చేస్తాము అనగా నమ్మి వివరాలు చెప్పి డబ్బు పంపిస్తాడు అతని ఖాతా నుండి 30 వేల నగదు సైబర్ మోసగాళ్ళు బదిలీ చేసుకోగా బాధితుడు మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేశాడని ఎస్పీ అన్నారు.

## ట్రాక్టర్ దొంగల ముఠాగు ట్టురట్టు..

త్రిపురారం. ప్రభాతవార్త:



కౌలు పొలానికి వ్యవసాయ పెట్టుబడులకు లేక, నెలవారీ కిస్తులు చెల్లించలేక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఆలోచన తదితర కారణాలతో ముఠాగా ఏర్పడి న ఇద్దరు యువకులకు మరో ఇద్దరు తోడై పగటిపూట రెక్కి నిర్వహించి రాత్రిపూట వ్యవసాయ పరికరాల చోరీకి పాల్పడుతున్న ముఠా సభ్యులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజనల్ అధికారి రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవా ర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో త్రిపురారం సబ్ ఇన్స్పెక్టర్ వై. ప్రసాద్ తన సిబ్బందితో కలిసి దొంగతనాల నియంత్రణలో భాగంగా ఆంజనపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని అంజనపల్లి గ్రామానికి చెందిన వేముల నాగరాజు తన స్వరాజ్ ట్రాక్టర్ పై కల్టివేటర్, ఆఫ్ విల్స్, ట్రాక్టర్ గొర్రు తో వెళుతుండగా అతని ముందు డేగవత్ బాబు నాయక్ ద్విచక్ర వాహనంపై, ట్రాక్టర్ వెనకాల ఎరుకల శివ, గద్ద ల రాజీవ్ మరో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అనుమానం వచ్చిన పోలీసులు వారిని ఆపి తనిఖీ చేసి విచారించగా వారు తాము చేసిన నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అందులో మొదటి నిందితుడు వేముల నాగరాజు తాను కౌలుకు చేసిన పొలానికి వ్యవసాయ పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతుండగా మండలంలోని పాల్తీ తండాకు చెందిన డే గావత్ బాబునాయక్ పరిచయమై అతనికి ఇంటికి నెలవారీకి స్తీలు చెల్లించడంలో ఇబ్బందులు పడుతుండటంతో వారు దొంగతనాలు చేయాలనుకుని గ్రామాల శివారులో ఖాళీ, జనసంచారం లేని ప్రదేశాల్లో ఉంచిన ట్రాక్టర్లు, ట్రాలీలు, వ్యవసాయ పనిముట్ల కొరకు పగటిపూట తమ ద్విచక్ర వాహనాలపై నిందితులు రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో మొదటి నిందితుడి ట్రాక్టర్ ఇంజన్ సహాయంతో వ్యవసాయ పరికరాలను దొంగతనాలు చేసే వారన్నారు. వీరు గత మూడు నెలలుగా మొదటి, రెండవ నిందితుడు బొంత శంకర్ తో కలిసి మండలంలోని బెజ్జి కల్ శివారులో ఉంచిన ట్రాక్టర్ ట్రాలీని, మొదటి, మూడవ నిధితుడు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఓగ్గు నవీన్ సహకారంతో నిడమనూరు మండలం దన్ సింగ్ తండా రేగులగడ్డ గ్రామాల మధ్య కోళ్ల ఫారం వద్ద ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీను మొదటి, నాల్గవ నిందితుడు మండలంలోని మారెమ్మ గుడి సమీపంలోని కాన్యతండ వద్ద పొలంలో ఉంచిన ట్రాక్టర్,ట్రాలీ, నీలాయి గూడెం గ్రామానికి చెందిన తుమ్మల పెద్ద మల్లారెడ్డి పొలం పొదల్లో ఉంచిన కల్టివేటర్ ను తమ దేనని నమ్మించి ఆంధ్రలో తక్కువ ధరకు విక్రయించి డబ్బులు పంచుకున్నట్లు తెలిపారు. చోరీకి గురైన ట్రాక్టర్, ట్రాలీలను కొనుగోలు చేసిన ఆంధ్ర ప్రాంత రైతుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుండి ట్రాక్టర్ ట్రాలీలు,ట్రాక్టర్ ఇంజన్లు, కల్టివేటర్స్, ఆఫ్ వీ ల్స్, మొదటి నిందితుడి సొంత ట్రాక్టర్ ఇంజన్, ట్రాక్టర్ గొర్రు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడే ముఠా గుట్టు రట్టు చేసి, కేసును చేదించిన ఎస్ ఐ వై. ప్రసాద్ తో పాటు సిబ్బంది ఆర్. శ్రీనివాస్, ఎస్. శ్రీను, నవీన్ రెడ్డి, రాంబాబు, రాము, చాంద్ పాషా, నరసింహ, మణిరత్నం లను అభినందించారు.

## డివిజన్‌లో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త






చౌటుప్పల్ డివిజన్‌లో సోమవారం రంజాన్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహించిన ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. సమస్థ మానవాళి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో శాంతియుత వాతావరణంలో జీవనాన్ని సాగించాలని ప్రార్ధిస్తూ వేడుకున్నారు. చౌటుప్పల్ పట్టణంలో ఈద్గా వద్ద వేలాది మంది ముస్లీం సోదరులు ప్రార్ధనలు జరుపుకున్నారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ముస్లీంలు ఈద్గాల వద్దకు చేరుకోవడం ప్రాంరభం కావడంతో పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. ఈద్గా కమిటీ అధ్యక్షులు ఎండి. బాబా షరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఈద్గాను సందర్శించి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బేడ బుడిగ జంగాల నియోజకవర్గ అధ్యక్షులు పస్తం గంగరాములు, తదితరులు పాల్గొన్నారు. భక్తి శ్రద్దలతో ముస్లీంలు ప్రార ్ధనలు నిర్వహించి ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన మజ్జిక ప్యాకెట్లను ముస్లీం సోదరులకు పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో ముస్లీంలు రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. గ్రామాల్లోని ఈద్గాల వద్దకు చేనేకుని భక్తి ప్రభక్తులతో ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొక్కరు ఆలింగనం చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈద్గా వద్ద పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త




సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లీంలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో భక్తి శ్రద్దలతో చేపట్టిన ఉపవాస దీక్షలను ముగించుకుని స్థానిక ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చిన్నా.. పెద్దా తేడాలు లేకుండా ఈద్గాల వద్ద ప్రార్ధనల్లో వారి పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను మత పెద్ద చదివి వినిపించారు. అనంతరం ఒకరికొక్కరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అక్కడికి చేరుకున్న వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురంలో జరిగిన రంజాన్ వేడుకల్లో మైనార్టీ నాయకులు ఎండి. రహీం షరీఫ్‌తో పాటు పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అదే విధంగా జనగాం గ్రామంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో టి.పిసిసి జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె. బడేసాబ్, నాయకులు షేక్ కైసర్, ఈద్గా కమిటీ చైర్మన్ మహ్మద్ ఖాలేక్, మజీద్ కమిటీ సదర్ మహ్మద్ మునీర్, నాయబ్ సదర్ మహ్మద్ ఎజాస్, చాంద్, మహ్మద్ ఉస్మాన్, జానీ, కరీం, ఖాసీం, ఫేరోజ్, నజీర్, సలీం, రహీం, మదార్, గాలిబ్, జిలానీ, అఖిల్, ఆదిల్ తదితరులున్నారు.

# మురికి కూపం ప్రజలకు శాపం

## ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
## మురుగు నీటి కాలువ పూర్తయ్యేదెన్నడో?
## మురికి నీటి కాలువలకు పరిష్కారం దొరికేనా..!

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త:





మురికి నీటి కాలువ పనులను మధ్యలో నిలిపి వేయడంతో ప్రయాణికులు, పాదచారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట గ్రామ పరిధిలోని బంధం నుండి కవ్వ చెరువు అవతలి వరకు మురుగు కాలువ నిర్మాణ పనుల కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ 15వ ఆర్థిక నిధులు 23.85 లక్షల నిధులు మంజూరు చేయించారు. మురుగు కాలువ పనులు చేపట్టగా కొంతమేర పనులు జరుగగా నెమరుగోముల గ్రామస్తులు అడ్డుకోవడంతో అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయి. కేవలం ఐదు లక్షల పనులు పూర్తి అయినట్లు రికార్డు చేశారు. అసంపూర్తి పనులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీటి కాలువ నీరు రోడ్డుపై పారడంతో మురికి కూపంగా మారింది. దీంతో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు నీటి కాలువ రోడ్డుపై పారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. మురుగు కాలువ నిర్మాణంలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపిన కొంతమంది నాయకులు కావాలని నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని అన్నారు. సిపిఎం నాయకులు మురుగు నీటి కాల్వ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెందుకు వివిధ రీతిలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. పరిస్థితి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు మురుగు కాల్వ నీరు నిలువ ఉంటున్న స్థలాన్ని పరిశీలించారు. మురుగునీరు రోడ్డుపై ప్రవహించడానికి గమనించారు. మురుగు కాలువను తరలించడానికి ఎక్కువ మొత్తంలో నిధులు అవసరం ఉన్నదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ కలెక్టర్ కు సమస్య పై వివరించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవచూపి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. మురుగు నీటి కాల్వ తరలింపుతో ఏ గ్రామానికి ఇబ్బందులు ఉండవని దాయరా, జమీలాపేట, నెమురగొముల గ్రామాల నాయకులు సహకరించాలని రాయరావుపేట నాయకులు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ కాల్వ ముందుకు సాగకపోవడం తో రాయరావుపేట గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులు పట్టించుకోకపోవడం తో పరిస్థితి మరింత ఇబ్బందిగా మారింది. ఉన్నత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి కాల్వ నిర్మాణ పనులు కొనసాగేందుకు సహకరించాలని కోరుతున్నారు.

# రేషన్ డీలర్ల భర్తీ ఎప్పుడో..?

## ఇంచార్జి రేషన్ డీలర్లతో లబ్ధిదారులకు తప్పని రేషన్ తిప్పలు

భువనగిరి,మార్చి 31 ప్రభాతవార్త :

కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటు, ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి మోక్షం కలగడం లేదు. జిల్లా స్థాయిలో జరగాల్సిన నియామకాలపై అడుగులుపడడం లేదు. 12 ఏళ్ల క్రితం చివరిసారిగాజిల్లాలో డీలర్లను భర్తీచేశారు. ఆ తర్వాత ఏర్పడిఖాళీలను భర్తీచేయలేదు.జిల్లా వ్యాప్తంగా 515 రేషన్‌దుకాణాలు కొనసాగుతున్నాయి . రేషన్ షాపులు నిర్వహించే మహిళలు కొంతమంది పెళ్లిళ్ల చేసుకొని అత్తగారిల్లులకు వెళ్లిపోయారు. మరికొన్ని షాపుల ను నిర్వహించే యజమానులు చనిపోవడంతో దశాబ్ద కాలంగా ఖాళీ లు ఏర్పడడంతో ఇంచార్జి రేషన్ డీలర్లతోనే రేషన్ సరుకులను పంపిణీ చేయాల్సిన దుస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిధిలోని అనేక గ్రామాల్లో నెలకొన్నది. అయితే ఖాళీగా ఉపోస్టులు భర్తీ చేయాలని జిల్లా పౌరసరఫరాలశాఖఅధికారులు అదనపు కలెక్టర్ అనుమతితో 2022 లో నోటిఫికేషన్లు జారీ చేశారు . ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న ఇప్పటికీఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. ఇంఛార్జి డీలర్ లుగా కొనసాగుతున్న డీలర్లు తనసొంత దుకాణంలో బియ్యంపంపిణీ పూర్తయ్యాక ఇంచార్జి ఉన్న చోటుకు వచ్చి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.జిల్లాలో 2,17,072 రేషన్ కార్డులు ఉండగా వాటి పరిధిలోని ఆరు లక్షల 64వేల 43 మందికి ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. . ప్రస్తుతం జిల్లాలో 515 రేషన్ షాపులు నిర్వహించాల్సి ఉండగా అందులో 94రేషన్ షాపుల్లో ఖాళీలు నెలకొనడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంచార్జి రేషన్ డీలర్లతోనే ఏళ్లతరబడినుండినెట్టుకొస్తున్నారు కొత్తవారినినియమిస్తేవినియోగదారులకు సరకులను సకాలంలోపంపిణీ చేసే అవకాశం ఉంది.. కాదా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 94 రేషన్ షాప్ డీలర్ల ఖాళీలలో భువనగిరి డివిజన్ లో 60 ,చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 34 రేషన్ డీలర్లు ఖాళీగా ఉన్నాయి. వాస్తవంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 2116 రేషన్ షాపులు ఉండాల్సిన ఉండగా అందులో అత్యధిక రేషన్ షాపుల్లో డీలర్ల పోస్టులు ఖాళీలు ఏర్పడ్డాయి. ఏళ్ల తరబడి నుండి ఇంచార్జి రేషన్ డీలర్లతోనే కాలం వెలదీస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 991 ,సూర్యాపేట జిల్లాలో 610 రేషన్ డీలర్లు ,భువనగిరి జిల్లాలో 515 మంది రేషన్ డీలర్లు ప్రభుత్వం ప్రతినెల పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉంది. కాగా వాస్తవంగా ఖాళీ అయిన రేషన్ డీలర్లను తక్షణమే భర్తీ చేసి వినియోగదారులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించాల్సిన అధికార యంత్రాంగం దశాబ్ద కాలం పైగా నెలకొన్న ఖాళీలను భర్తీ చేయకపోతున్న తీరుపట్ల క్షేత్రస్థాయిలో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంపన్న వర్గం తినే సన్నబియ్యాన్ని రేషన్ రేషన్ షాపుల ద్వారా నేటి నుంచి సామాన్య పేద ప్రజానీకానికి ఉచితంగా అందించడానికి అడుగులు వేస్తున్న తరుణంలో ఇంచార్జి రేషన్ డీలర్లతో అధికారులకు సవాలక్ష ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఖాళీ అయిన రేషన్ డీలర్ల స్థానంలో పూర్తిస్థాయిలో రేషన్ డీలర్లను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు కసరత్తు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా రంజాన్ పండుగ

## -ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక ప్రార్థనలు

మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త

ముస్లీంల అతిపెద్ద పండుగ రంజాన్ వేడుకలను సోమవారం ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధల నడుమ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పూర్తి చేసుకున్న ముస్లీంలుకొత్త దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో ఈద్గాల వద్దకు చేరుకొని పండుగ నమాజ్ చేశారు. నమాజ్ అనంతరం ముస్లీం సోదరులకు వివిధరాజకీయ పార్టీల నేతలు సంఘాల ప్రతినిధులు ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయ వస్త్రాలు ధరించిన ముస్లీం యువ ప్రత్యేక అకర్షణగా నిలిచారు. . అనంతరం ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, జానీ, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలు, సిద్దునాయక్, ధనావత్ భాస్కర్‌నాయక్. పాతూరి శరత్‌చక్రి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాపవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని గాంధీనగర్ 35వ వార్డుకు చెందిన షేక్ రూహిద్‌కు అంబేద్కర్‌యువజన సంఘం నాయకులు అహ్వానం మేరకు వారి అతిథ్యం స్వీకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్సీ వెల్ఫేర్ సాంస్కృతిక జిల్లా కార్యదర్శి వీరప్రతాప్, ఉబ్బపల్లి శంకర్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ధైద శ్రీనివాస్, ఎస్‌కె ఖాజా, ఖలీల్, ఎస్‌కె మహిమూద్, ధైద సైదులు, ధైద శరత్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 6వ వార్డులో విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్ అహ్వానం మేరకు వారి అతిథ్యం స్వీకరించిరంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు ఇంచార్జి అంబటి వెంకటకృష్ణ, పాతరబోయిన





వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొట్టా అంజనేయులు, పల్లా శ్రీనివాస్, గుమ్మడవెల్లి అంజి, సైదులు, తుకారాం, ఉపేందర్, భాస్కర్, రేషన్ డీలర్లు వెంకటేశ్వర్లు, బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థరంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ మస్జిద్, అవంతీపురంలో గల ఈద్గా వద్దరంజాన్ మాస ఉపవాస దీక్షల ముగింపు ఈద్ ఉల్‌ఫితర్ పండుగలో భాగంగా సమాజ్ అనంతరంఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం ముస్లీం సోదరులందరిని కలిసి బిఆర్ఎస్ పార్టీమిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ముస్లీం సోదర, సోదరీమణులంతా రంజాన్ పండుగ పర్వదిన వేడుకలను సంతోషంగాబీబ్, కోల రామస్వామి, వజ్రం, పోలు నాగార్జన, తుమ్మల ఫణికుమార్, పునాటి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.